SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	విడుదు ద్వారా రూ. పై.	పోస్టు ద్వా రూ. పై.
సంవత్సరం చందా	26-00	31-20
అర్ధ సంవత్సరం	13-00	15-60
మిగిలిన మాసములు	6-50	7-80

ఉదయం *** విజయవాడ సోమవారం 3-4-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 3 6 పుటలు వెల 16 పైసలు న్యూఢిల్లీ 2 పైసలు మొత్తం 18 పైసలు

304009

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

సాధన భాస్కర్ లవణ్
అన్నివిధములైన ఉదరవ్యాధులకు
సాధన ఔషధాలయ - ధారా
కార్యాలయం: కొంగర్ బాగ్ బిల్డింగ్స్, హైదరాబాద్. (ఎ.పి.)

కృష్ణా డెల్టాకు తుంగభద్రనీరు విడుదలపై హైదరాబాద్‌లో ఉన్నతస్థాయి చర్చలు

మైసూరుతో కూడా కేంద్ర ప్రతినిధులు సమాలోచనలు జరిపే సూచనలు

నాగార్జున సాగర్ ఎడమ కాల్వ కింద 4 తూముల ద్వారా నీటి సప్లయికి ఏర్పాటు

"మొన్న ఎన్నికల తరువాత తుంగభద్ర స్నానపులు తెగ అమ్ముడు పోతున్నాయి."

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 2.

తుంగభద్ర నీరును నాగార్జునసాగర్‌కు, కృష్ణా డెల్టాకు విడుదల చేసే సమస్యపై కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, తుంగభద్ర డ్యాం బోర్డు అధ్యక్షులు శ్రీ బన్సాల్ నేడిచ్చటకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వంతో సమాలోచనలు జరిపారు.

ఆ తర్వాత వీరు మైసూరు ప్రభుత్వంతో కూడా చర్చలు జరుపుతారు.

ఈ లోగా నాగార్జునసాగర్ ఎడమకాల్వ కింద నాలుగు పెద్ద తూములనుంచి పాలేరుకు నీరుతోడించే ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీర్లు చేశారు.

కేంద్ర నీటిపారుదల విద్యుత్‌శాఖ మంత్రి డా. కె. ఎల్. రావు తుంగభద్ర డ్యాం బోర్డు అధ్యక్షుడు శ్రీ బన్సాల్ యివ్వాళ ఇక్కడ లేక్‌వ్యూ అతిథి గృహంలో రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి, పబ్లిక్ వర్క్స్‌శాఖ కార్యదర్శి శ్రీ గంగాధ్యాయ, చీఫ్ యింజనీరు శ్రీ కృష్ణారావు నాగార్జునసాగర్ క్రింద రెండవ పంట రక్షణ గురించి సమాలోచనలు జరిపారు.

చీఫ్ ఇంజనీరు శ్రీ టి. సి. కృష్ణారావు శ్రీశైలంవెళ్లి అక్కడ నుండి నాగార్జున సాగర్‌కు గొట్టనులుపంపి యిక్కడకు తిరిగి వచ్చి యివ్వాళ చర్చలో పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ కాలువల చీఫ్ యింజనీరు శ్రీ వాకిరెడ్డి సూర్యనారాయణ నిన్న రాత్రి నాగార్జునసాగర్ వెళ్ళి యెడమకాలువ క్రింద నాలుగు పెద్ద తూములలో నుంచి పాలాలకు నీళ్ళు తోడించే యేర్పాట్లు చేసి వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు యీ సాయంత్రం శాసన సభలోని తమ గదిలో కేంద్రనీటిపారుదల విద్యుత్ శాఖల మంత్రి డా. కె. ఎల్. రావును కలుసుకుంటారు. డా. రావు ముఖ్యమంత్రితోను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతోను తుంగభద్రనీరు నాగార్జునసాగర్‌కు కృష్ణాడెల్టాకు విడుదల చేసే సమస్య గురించి చర్చిస్తారు.

ఇక్కడ సంప్రదింపుల అనంతరం కేంద్ర ప్రభుత్వం నీటివిడుదల సమస్య గురించి మైసూరు ప్రభుత్వంతో చర్చిస్తుంది.

స్నాన మందిరంలో ప్రేలుడు: 15 మంది మృతి

150 మందికి గాయాలు:

ఇరాన్‌లో దారుణ

టెహ్రాన్, ఏప్రిల్ 2: ఇరాన్‌వాయువ్య ప్రాంతంలోని షాపూర్ వద్ద గల ఒక స్నాన మందిరంలో నిన్న ప్రేలుడు సంభవించి 15 మంది స్త్రీలు, పిల్లలు మరణించారనీ, మరో 150 మంది గాయపడ్డారనీ ఇక్కడకు అందిన వార్తలు తెల్పుతున్నాయి.

షాపూర్ పట్టణం ఆజర్‌బైజాన్‌రాష్ట్రంలో ఉన్నది. అక్కడ ఉన్న ఈ స్నాన మందిరంలో కొంత భాగం కూలిపోవడంతో వేడినీటి పంపులు తుత్తునియలై ప్రేలుడు సంభవించినట్లు ఎట్టెలా వార్తాపత్రిక పేర్కొన్నది.

11వ శతాబ్దంనాటి బుద్ధ విగ్రహం

మంగళూరు, ఏప్రిల్ 2: ఇక్కడకు సమీపాన 48 కిలో మీటర్లు దూరంలో మూడబిద్రి సమీపాన పుత్తిగే అనే గ్రామంలోని సోమనాథేశ్వర స్వామి ఆలయంలో 11వ శతాబ్దం నాటిదిగా విశ్వసించబడుతున్న బుద్ధ భగవానుని విగ్రహం ఒకటి బయట పడింది. ఈ విగ్రహం ఎత్తు 25 సెంటీ మీటర్లు.

లేత నీలం రంగు రాతితో ఈ విగ్రహం రూపొందించబడిందని పురాతత్వ శాస్త్రవేత్త డా: పి. గురురాజ భట్ పత్రికా విలేకరులకు చెప్పారు. జిల్లాలో ఇలాంటి విగ్రహాలు ఇంతకు మునుపు రెండు కనిపించాయనీ, ఇది మూడవ దనీ ఆయన వివరించారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతో రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే.

మళ్లీ తాష్కెంట్ పద్ధతి ఒప్పందం చేసుకొంటే దేశవ్యాపిత ఆందోళన

జనసంఘ్ అధ్యక్షుడు వాజ్‌పాయి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: ఈసారి భారత దేశం పాకిస్తాన్‌తో తాష్కెంట్ పద్ధతి శాంతి ఒప్పందానికి అంగీకరిస్తే దేశ వ్యాపితంగా తమపార్టీ ఆందోళన ప్రారంభించ గలదని జన సంఘ అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారి వాజపాయ్ నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ వాజపాయ్ ఇక్కడ విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఆకస్మికంగా మాస్కో వెళ్లడంలో కొంత ప్రాధాన్యత ఉన్నట్టు కనిపిస్తున్న దన్నారు.

పాకిస్తాన్‌లో తాష్కెంట్ పద్ధతి ఒప్పందానికి ఆమోదించవలసిందిగా భారత్‌పై ఒత్తిడి చేయడానికి సోవియెట్ యూనియన్ ప్రయత్నిస్తున్నదని ప్రజలలో గల భయాందోళనలను ఈ పర్యటనలో మరింత తీవ్రం చేసిందని ఆయన అన్నారు.

అధ్యక్షుడు భుట్టో స్థానం బలపరచడానికి భారత్—పాకిస్తాన్‌ల మధ్య చర్చలకు మార్గం సుగమం చేయడానికి వీలుగా 93 వేల మంది పాకిస్తాన్ యుద్ధ కైదీలను భారత్ విడుదల చేయాలని రష్యా వాంఛిస్తోందన్న వదంతులు కలవని శ్రీ వాజపాయ్ అన్నారు.

తమ జోక్యం ద్వారా యుద్ధ కైదీల విడుదల జరగడంవల్ల పాకిస్తాన్ అమెరికా, చైనా ప్రభావం నుంచి దూరమయి సోవియెట్ యూనియన్‌కు చేరువ కావడానికి వీలవుతుందని సోవియట్ నాయకులు ఆలోచిస్తున్నట్టు కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌తో అతుకుబోతుకుల ఒప్పందం" కుదుర్చుకొనడానికి ఆమోదించేందుకు ఎలాంటి ఒత్తిడులకు భారత్ గురికారాదని శ్రీ వాజపాయ్ ప్రకటించారు. ఉపఖండంలో సుస్థిర శాంతిని సాధించేందుకు ఉద్దేశించిన సంపూర్ణమైన ఒప్పందం కుదిరిన అనంతరం యుద్ధ కైదీల విడుదల జరగాలి కాని ముందు కాదని ఆయన అన్నారు.

—:o:—

రాష్ట్రాల ఖర్చులకు అప్పుల పరిమితి పెంపు

వోవర్ డ్రాఫ్టు అనుమతించరాదన్న కేంద్ర ప్రభుత్వనిర్ణయం దృష్ట్యా రిజర్వుబ్యాంక్ యోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: కొన్ని రాష్ట్రాలు అనుమతి లేకుండా తీసుకునే వోవర్ డ్రాఫ్టు లను 1972 ఏప్రిల్ 1వ తేదీనుంచి నిలిపి వేయాలని కేంద్రప్రభుత్వము నిర్ణయించు కొన్నందున వాటి దైనందిన ఖర్చుల నిమిత్తం రాష్ట్రప్రభుత్వాలకు ఇచ్చే అప్పుల పరిమితులను రిజర్వు బ్యాంకు పెంచే అవకాశం ఉన్నది.

ఈ నెలలో జరుగవచ్చునని అనుకుంటున్న ఈ సవరణ వల్లను, ప్రణాళికేతర ఖర్చులకు సంబంధించిన లోటును ఎదుర్కొంటున్న ఆర్థికంగా బలహీనమైన రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం ప్రత్యేక సదుపాయం కల్పించడం వల్లను, రాష్ట్రాల వార్షిక ప్రణాళికల పెట్టుబడులు అల్పం కాగల మనకులకు తగ్గట్టుగా ఉండాలన్న మూడవ పద్ధతిని, ఇంతవరకు అనుమతి లేకుండా వోవర్‌డ్రాఫ్టులు పుచ్చుకుంటున్న రాష్ట్రాల శ్రేయోదాయకమైన ప్రభావం ఉండగలదని భావిస్తున్నారు.

కేంద్రం సూచించిన ద్రవ్య సంబంధమైన క్రమశిక్షణనుపాటించేందుకు రాష్ట్రాలు స్వూలంగా అంగీకరించాయి. అయినప్పటికీ ముఖ్యంగా ఉద్యోగుల కరువుభత్యం లేదా తాల సేకర్ల సవరణ మూలంగా కొన్ని రాష్ట్రాల ప్రణాళికేతరఖర్చులు పెరుగవచ్చు.

1972 మార్చి 31వ తేదీ నాటికి మిగిలి ఉన్న వోవర్ డ్రాఫ్టులో 15 శాతం తెల్లించడానికి అన్ని రాష్ట్రాలు అంగీకరించాయి. మహారాష్ట్ర ప్రభుత్వం మాత్రం రు. 13 కోట్లు అనగా 15 శాతానికి పైబడి చెల్లించడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలిసింది.

అనుమతి లేకుండా తీసుకొనబడిన వోవర్ డ్రాఫ్టు మొత్తం మార్చి నెల మధ్యలో రు. 470 కోట్లు మేరకు ఉన్నది. అయితే ఫిబ్రవరి 25వ తేదీనాటిగాని వోవర్‌డ్రాఫ్ట్ ఖచ్చితంగా ఏ మేరకు ఉండేది తేలదు. రాష్ట్రాల బర్చుల క్రింద జమకట్టవలసిన ఆదాయాలను పరిగణనలోకి తీసుకుని 1971—72 అకౌంట్లను అప్పటికిగాని పూర్తి చేయడం జరుగదు.

ప్రణాళికేతర ఖర్చులలో ఎదుర్కొనవలసి వచ్చిన లోటును భర్తీ చేసుకొనేందుకు 1971—72లో కేంద్రప్రభుత్వము 8 రాష్ట్రాలకు రు. 142 కోట్లు మేరకు ప్రత్యేక అడ్వాన్సుల సదుపాయము కల్పించింది. జమ్ము—కాశ్మీరు, రాజస్థాన్, ఒరిస్సా, మైసూరు, ఆంధ్రప్రదేశ్, అస్సాం, కేరళ, మేఘాలయ రాష్ట్రాలు ఈ సదుపాయం పొందాయి. 1972—73 బడ్జెట్‌లో ఇలాంటి సదుపాయం నిమిత్తము రు. 130 కోట్లు కేటాయించబడింది.

పాకిస్తాన్‌కు 10 లక్షల పౌనుల బ్రిటిష్ ఋణం

తరబేలా డామ్ నిర్మాణానికి

ఇస్లామాబాద్, ఏప్రిల్ 2: ప్రపంచమైన తరబేలాడామ్ నిర్మాణానికిగాను పాకిస్తాన్‌కు వడ్డీ లేకుండా 10 లక్షల పౌనులు ఋణం అనిజచేసేందుకు బ్రిటన్ నిన్న ఒక ఒప్పందం మీద సంతకం చేసింది.

ఈ కొత్త ఋణంతో ఆ డామ్ నిర్మాణానికి బ్రిటన్ ఇంతవరకు ఇచ్చిన అప్పు 76 లక్షల పౌనులకు పెరిగింది. తరబేలాడామ్ ప్రపంచం మొత్తం మీద పెద్ద మట్టిడామ్ అవుతుంది. భూపాత్రమైన సింధులోయ విద్యుచ్ఛక్తి, సేద్యపునీటి పారుదల పథకంలో ఈ డామ్ ఒక భాగం.

—:o:—

భోపాల్, ఏప్రిల్ 2: మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు జరిగే అయిదు సీట్ల ఎన్నికలకు మొత్తం పదిమంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, వరద నిరోధక పథకాల దర్యాప్తు

ఆంధ్రకు కేంద్రంచే రు 25 లక్షల ఋణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నీటిపారుదల, వరదల నిరోధం, విద్యుచ్ఛక్తి పథకాలను గురించి దర్యాప్తు చేయడానికి 17 రాష్ట్రాలకు వాటికు కోట్ల రూపాయల మేరకు ప్రత్యేక ఋణాలను కేంద్రప్రభుత్వము మంజూరు చేసింది.

ప్రణాళికేతర సహాయంగా ఈ ఋణాలు మంజూరు చేశారు. 15 వార్షిక వాయిదాలలో ఈ మొత్తము వాపసు చెల్లించాలి.

ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు 25 లక్షలు, అస్సాంకు 5 లక్షలు, బీహారుకు 40 లక్షలు, గుజరాత్‌కు 28 లక్షలు, హర్యానాకు 12 లక్షలు, జమ్ము, కాశ్మీరుకు 5 లక్షలు, కేరళకు 12 లక్షలు, మధ్యప్రదేశ్‌కు 40 లక్షలు, మహారాష్ట్రకు 27 లక్షలు, మైసూరుకు 25 లక్షలు, ఒరిస్సాకు 20 లక్షలు, రాజస్థానుకు 25 లక్షలు, తమిళనాడుకు 42 లక్షలు, ఉత్తరప్రదేశ్‌కు 30 లక్షలు, పశ్చిమబెంగాలుకు 19 లక్షలు, హిమాచల్ ప్రదేశ్‌కు 30 లక్షలు, పంజాబ్‌కు 15లక్షల రూపాయలు ఋణం మంజూరు చేయటం జరిగింది.

దోంగ్‌హావద్ద ఉత్తర, దక్షిణ వియత్నాం టాంకు దళాల ద్వంద్వ యుద్ధం

సైగాన్, ఏప్రిల్ 2: నిస్సైనిక మండలానికి 15 కిలోమీటర్ల దక్షిణంగా వున్న దోంగ్‌హా పట్టణం పాలిమేరల్లో నేడు దక్షిణ, ఉత్తర వియత్నాం టాంకు దళాల మధ్య ద్వంద్వ యుద్ధం జరిగిందని సైగాన్ సైనిక అధిష్ఠాన వర్గ ప్రతినిధి వెల్లడించారు.

ఈ పట్టణం దక్షిణ వియత్నాం భూభాగంలో ఉన్నది.

పట్టణానికి 300 మీటర్లు దూరములో జరిగిన ఈ యుద్ధములో రెండు ఉత్తర వియత్నామీ టాంకులు ధ్వంసమైన పని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నాం టాంకుల దళానికి విమానాలు అండగా ఉండి దాడులు జరిపాయి. దోంగ్‌హా నగరాన్ని ఎన్నో ఉత్తర వియత్నామీ టాంకులు సమీపించాయో తనకు ఖచ్చితంగా తెలియదని ఆ ప్రతినిధి చెప్పారు.

రెండు అమెరికన్ యుద్ధ నౌకలపై దెబ్బ

సైగాన్, ఏప్రిల్ 2. కమ్యూనిస్టు తిరుగుబాటు దళాలు నిన్న అమెరికా సప్తమ నౌకా దళానికి చెందిన రెండు డిస్ట్రాయర్లను దెబ్బతీశాయి. ఈ డిస్ట్రాయర్లు నిస్సైనిక మండలం సమీపంలో దక్షిణ వియత్నాం సేనలకు మద్దతుగా రాకెట్లు వదలుతున్న సమయంలో ఈ సంఘటన జరిగింది.

అయితే తమ నౌక ఏదీ దెబ్బతిన లేదని సప్తమ నౌకా దళం ప్రతినిధి అన్నారు.

రెండవ రక్షణ శ్రేణికి సైగాన్ సేనల ఉపసంహరణ

సైగాన్, ఏప్రిల్ 2: నిస్సైనిక మండలం తూర్పు ప్రాంతంలో ఉత్తర వియత్నాం సైన్యాలు జరుపుతున్న దాడుల దృష్ట్యా దక్షిణ వియత్నాం సైన్యాలు తమ రెండవ రక్షణ శ్రేణికి ఉపసంహరించుకున్నాయి. అయితే సైగాన్ సేనలు రెండవ రక్షణ శ్రేణిలో నిలిచి పోరాడు తున్నట్లు కన్పిస్తున్నదని అమెరికన్ సైనిక వర్గాల వారు నేడు చెప్పారు.

యుద్ధ ప్రాంతంలో ఆకాశం మేఘావృతమవుతున్నది. దానితో అమెరికన్ బాంబర్ విమానాలు సైగాన్ దళాలకు గట్టి మద్దతు యివ్వడానికి అవకాశం లేక పోయింది. బి—52 బాంబర్లు అయిదు సార్లు మాత్రమే మేఘాలకు పైగా వెళ్ళి శత్రుసేనలపై బాంబులు వేశాయి.

తూర్పురంగంలో ఉత్తర వియత్నామీయుల ముందడుగును ఇప్పటికి నిరోధించడం జరుగుతోంది. కమూనిస్టు సేనలు ఇంత వరకు పదాతిదాడిని జరుపలేదు కాని క్యాంగ్ త్రి దోంగా పట్టణాలపై అగ్ని వర్షాన్ని కురిపిస్తున్నాయి.

—:o:—

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన సభ్యులు సోమవారం నుంచి ప్రమాణ స్వీకారాలు చేస్తారు. ఈ నెల 8వ తేదీతో రాజ్యసభకు కొత్త సభ్యుల ఎన్నికలు పూర్తి అవుతాయి.

1969 70లో కేంద్ర ఉద్యోగుల సంఖ్య 43 వేలు పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: కేంద్ర ప్రభుత్వంలో పని చేసే పౌర ఉద్యోగుల సంఖ్య 1969—70 లో 1·6 శాతం పెరిగింది. అంటే ఆ క్రిందటి సంవత్సరం కంటే వారి సంఖ్య 43000 పెరిగింది.

1970 మార్చి 31వ తేదీకి కేంద్ర ప్రభుత్వంలో పని చేసే పౌర ఉద్యోగుల సంఖ్య 28.511 లక్షలు. వీరిలో రెగ్యులర్ తరగతికి చెందిన వారు 26.492 లక్షలు. మిగిలిన వారు రెగ్యులర్ తరగతికి చెందని వారు.

కేంద్రోద్యోగులలో 51.3 శాతం రైల్వేలో పని చేసే ఉద్యోగులు. 13.9 శాతం తంతి తపాలాశాఖ ఉద్యోగులు. 17.8 శాతం రక్షణ శాఖలో పని చేసే పౌర ఉద్యోగులు.

భుట్టో సభ నుంచి సింధీ రైతుల వాకౌట్ వార్త: పాక్ రేడియో వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: పాకిస్తాన్ ప్రెసిడెంట్, భుట్టో మార్చి 31 న సింధ్‌లో బహిరంగసభలో మాట్లాడినప్పుడు సింధి (సింధు రాష్ట్రానికి చెందిన) రైతుల మధ్య నిరసనను గురించి రాయిటర్ వార్తాసంస్థ వెల్లడించిన వార్త నిజం కాదని తేల్చివేయటానికి రేడియో పాకిస్తాన్ ప్రయత్నించింది.

శ్రీ భుట్టో బహిరంగ సభలో మాట్లాడుతూనికి వెళ్లిన పాన్‌ఘర్ నుంచి రాయిటర్ సంస్థ వార్తను ఇస్తూ, శ్రీ భుట్టో మాట్లాడుతూ వుండగా, బహిరంగసభలోనుంచి వేలాది సింధి రైతులు వాకవుట్ చేయటం ద్వారా భుట్టో పట్ల సామూహిక నిశ్శబ్ద నిరసనను వ్యక్తం చేశారని తెలిపింది.

ప్రెసిడెంట్ భుట్టో అర్థాంతరంగా మాట్లాడటం ఆపివేసి, వేదిక నుంచి (తాను మాట్లాడుటకు పాన్‌ఘర్‌లోని స్పోర్ట్స్‌స్టేడియంలో నిర్మించబడినది) గబగబా దిగి వెళ్ళారని, ఒక సైనిక హెలికాప్టర్‌లో ఆయనను రహస్యంగా తీసుకుని వెళ్లారని స్టేడియం ఖాళీగా మిగిలిందనీ, రాయిటర్ సంస్థ ఆయన వార్తమ తెలియజేసి వున్నది.

గత డిసెంబరులో ఖారల్‌తో యుద్ధంలో పోడి పోయిన మీదట అధికారంలో కొచ్చిన వచ్చిన మీదట ఆయనకు వ్యతిరేకంగా వ్యక్తమయిన ప్రజా ప్రదర్శనలలో యిది అత్యంత తీవ్రమైన నిరసన ప్రదర్శన అని రాయిటర్ పేర్కొన్నది.

ఆ సభలో ప్రెసిడెంట్ భుట్టో, తన మాతృభాష అయిన, సింధిలో, కొన్ని విషయాలు మాత్రం మాట్లాడారో లేదో, మొత్తం 15 వేల మంది అంతా నిశ్శబ్దంగా లేచి, స్టేడియంనుంచి నిష్క్రమించారు. మునుపటి బహిరంగ సభలలో వ్యక్తం అవుతూ వుండే తీవ్ర స్థాయి వ్యక్తీకరణల దోరణి

(పిగ 4వ పేజీలో)

రాజ్యసభకు నామినేటెడ్ సభ్యులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: శ్రీయుతులు పి. కె. దస్తూర్, అబు అబ్రహాం, హబీబ్ తన్‌వీర్, ప్రమథ్‌నాథ్ బిషీలను రాష్ట్రపతి రాజ్యసభ సభ్యులుగా నామినేట్ చేశారు.

శ్రీ దస్తూరి మాజీ అటార్నీ జనరల్. శ్రీ అబు అబ్రహాం కార్టూనిస్ట్, హబీబ్ తన్‌వీర్ ఉర్దూ కవికారుడు. ప్రమథ్‌నాథ్ బిషీ ప్రముఖ బెంగాలీ రచయిత.

సభ్యత్వ కాలం పూర్తి అయిన శ్రీయుతులు ఎం. పి. సెతల్వాడ్, ఎం. ఎస్. కౌల్, డాక్టర్ హెచ్. ఆర్. బహ్ల్, జి. శంకర్ కురూప్‌ల స్థానంలో వీరు నామినేట్ అయ్యారు. రాజ్యసభలో 12 మంది నామినేటెడ్ సభ్యులు ఉన్నారు.

—:o:—

శ్రీ టి. ఎన్. కౌల్ మాస్కో పయనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: విదేశాంగ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ నేటి ఉదయం ఇక్కడ నుంచి మాస్కో వెళ్లారు.

సోవియట్ నాయకులతో ఉన్నతస్థాయి చర్చలు జరుపుతున్న విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ బృందంలో ఆయన చేరతారు.

రు. 20 లక్షల
ఉగాది బంపర్ డ్రా బహుమతులు
మైసూరు స్టేట్ లాటరీ
మొత్తం బహుమతులు 13388
రు. 5,00,000 బంపర్ బహుమతి ఒక్కటే (5 సీరీస్‌లకు కలిసి)

డ్రా తేది 16-4-1972
వెల రు 1/- మాత్రమే

5	మొదట బహుమతులు	ఒక్కొక్కటి రు. 1,00,000
5	రెండవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 50,000
5	మూడవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 10,000
5	నాల్గవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 5,000
25	ఐదవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 1,000
250	ఆరవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 500
2500	ఏడవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 100
5000	ఎనిమిదవ బహుమతులు	ఒక్కొక్కటి రు. 50

మావి కన్సోలేషన్ బహుమతులుకూడా ఉన్నాయ్!
కండ్లు పెరిగే వగడు బహుమతులే కాకుండా, అపూర్వమైన కన్సోలేషన్ బహుమతులు, అంబర్ బహుమతుల్, ప్రతి సీరీలోని మొదటి ఏడు బహుమతుల ముందు, వెనుకలనుండు అంకెలకు వున్నాయ్!

మిక్సీ గ్రైండర్ రేడియోలు ఫ్రిజ్‌లు మిక్సర్స్

సోల్ పెర్లింగ్ ఏజెంట్లు:
మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమ్.,
(లాటరీ విభాగం) 'హరివివాస్', 38, కన్నింగ్‌హామ్ రోడ్,
బెంగుళూరు-1. టి. టెలిఫోన్: 28713
బ్రాంచీలు: బొంబాయి ● న్యూ ఢిల్లీ ● మద్రాసు

mes/mei 203 TEL

26th Draw
Rajasthan
STATE LOTTERIES

కోజా వారి డ్రా ఫలితములు
డ్రా తేది: 31—3—1972
1వ బహుమతి రు. 3,000/—
A 2854.0
రు. 500 వంతున 4 బహుమతులు
B 319688 C 159450
D 405838 E 304573
ఇతర సీరీస్‌లోగల పై నెంబర్లకు ఒక్కొక్కటి రు. 50 వంతున కన్సోలేషన్ బహుమతులు.
డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

26th Draw
Rajasthan
STATE LOTTERIES

కోజా వారి డ్రా ఫలితములు
డ్రా తేది: 30—3—1972
1వ బహుమతి రు. 3,000/-
B 252754
రు. 500 వంతున 4 బహుమతులు
C 035799 D 129128
E 102749 A 119935
ఇతర సీరీస్‌లోగల పై నెంబర్లకు ఒక్కొక్కటి రు. 50 వంతున కన్సోలేషన్ బహుమతులు.
డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పాడి పశువుల నష్టము

పాడిపశువుల నష్టముకై నెం: G—9113/72 తేది 15—3—72న వార్తా పత్రికలలో సబ్ కమిటీవారిచే ప్రకటింపబడిన టెండరు నోటీసు ననుసరించి నదరు పశువుల నష్టము తేది 10—4—1972 సా. 4 గంటలవరకు పాడిగింపబడినది. టెండర్లు అదే దినము సా. 4—30 గంటలకు తెరవబడును.

డిస్ట్రిక్టు కో ఆపరేటివ్ ఆఫీసర్, చిత్తూరు.
(సబ్ కమిటీసభ్యులు తరువున మరియు వారికై)

అందమునకు

చర్మ రోగములనుండి రక్షించుటకున్ను మీ సౌందర్య పోషణకున్ను మంచి సువాసన కల్గిన

"సుబా"

ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బును వాడండి.

Area Representative :
Ramakrishna S. Devarakonda
Manufactured by :
Suba Chemical Industries
Kammanahalle,
BANGALORE - 5.

దక్షిణ రైల్వే

కోటేషన్

తరువాత చేయబడిన సవరణలతో సహా ప్రజల యెరుక కొరకై, ప్రకటింపబడి, తేది 1—11—1972 మండి అమలుపరచు నట్టి స్కెడ్యూలు బిల్లు తేది 30.4.1972 వరకు కూడా అమలు నందు వుండగలవు.

మద్రాసు—3.
తేది 29.3.1972. } చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.

భారత ప్రభుత్వము

బాబా అటామిక్ రీసర్చ్ సెంటర్

ఆర్కిటెక్చర్ & సివిల్ ఇంజినీరింగ్ డివిజన్

బొంబాయి—85 (ఎ. ఎస్)

ఎస్. హెచ్. ఏ. ఆర్ ప్రాజెక్టు:—కీపింగు వద్ద టెంపరరీ హౌసింగ్‌కు క్వార్టర్సు నిర్మాణము—సివిల్ ఇంజినీరింగ్ మరియు ఇంటర్నల్ పబ్లిక్ హెల్త్ వర్క్సు — టెండరు నోటీసు తేది: 22—2—1972కు సంబంధించి టెండరు పారములు అమ్మకమునకు టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేదీ పొడిగించబడినది.

పై తెలిసిన పనికి టెండర్లను తేది: 1—4—1972కు బదులు 15—4—72 వరకు విక్రయించెదరు. టెండర్లను తేది: 3—4—1972కి బదులు 17—4—72 తేది మ: 2—30 గం. వరకు స్వీకరించి అదే రోజు మ: 3 గంటలకు తెరవెదరు. ఇతర నిబంధనలలో మార్పు లేదు.

సూపరింటెండింగ్ ఇంజినీర్,
(డి కై ప్స్)

శ్రీకాకుళం జిల్లాలో గిరిజన సహకార నారమిల్లు

ఏర్పాటుకు కృషి జరుగుతున్నదని కలెక్టర్ వివరణ

శ్రీకాకుళం, ఏప్రిల్ 2: పాచిపెంట మండల గిరిజనులలో 19 మంది సన్నకారు రైతులకు పాడిగేదెలను జిల్లా కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమనాయుడు అందజేశారు. పాడిగేదెలను పొందినవారు వాటి పట్ల జాగ్రత్త వహించాలని, రామభద్రాపురం పాల కేంద్రానికి పాలు విక్రయించాలని నిర్ణీత వాయిదాలలో అప్పును తిరిగి చెల్లించాలని ఆయన చెప్పారు. సీనియర్ గడ్డి పెంచవలసిందిగా ఆయన రైతులకు చెప్పారు. ప్రస్తుతం యిచ్చినపాట పట్ల జాగ్రత్తగా ఉంటూ సకాలంలో బుణాలు చెల్లిస్తే వచ్చే సంవత్సరం అదనంగా పాడిపశువులను అందజేయగలమన్నారు. పాడిపశువుల కొనుగోలుకు 20 మంది సన్నకారు రైతులకు 20 వేల రూపాయల బుణం సమకూర్చిన విజయనగరం సహకార సెంట్రల్ బ్యాంకును ఆయన అభినందించారు.

కూరగాయలు వగైరా పండించి ఎక్కువ ఆదాయాన్ని పొందవలసింది రైతులకు కలెక్టరు శ్రీ పురుషోత్తమనాయుడు పిలుపు చెప్పారు.

గిరిజన సహకార నారమిల్లు ఏర్పాటుకు కృషి జరుగు తున్నదని కూడా ఆయన పేర్కొన్నారు.

ఉత్సవ సభకు సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీ వి. గోవిందరాజాం అధ్యక్షత వహించారు. సంస్థ కార్యకలాపాలను వివరించారు. పాచిపెంట గిరిజన అభివృద్ధి బ్లాకులో త్వరలో సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థకు సంబంధించిన యితర పథకాలను అమలు పరుస్తామన్నారు.

పాడిపరిశ్రమకు, అధిక పంటసాయాన్ని యిచ్చే కార్యక్రమాల వంటి వాటికి సన్నకారు రైతులకు రు. 3.29 లక్షలు విజయనగరం కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బుణంగా యిచ్చిందని బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. ఎన్. రాజు చెప్పారు. నాణ్యత గల స్థిరీకరించడానికి నార ఫ్యాక్టరీని సెంట్రల్ పంపిందిగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయుర్దాయాలలో పి ఒక్కచోట నయినా ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ప్రభుత్వం మంజూరు చేస్తూ పెట్టుబడి ద్రవ్యం సమకూర్చగల మన్నారు.

రెండు వేల ఎకరాలను సమకూర్చుకుని వేయి గిరిజన కుటుంబాలకు పునరావాసం కలుగ చేస్తామని గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీ సి. ఎస్. రావు చెప్పారు. శ్రీకాకుళం గిరిజన సైలట్ పథకం దేశంలో గల ఆరు పథకాలలో ఒకటని గిరిజన కుటుంబాల గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తున్నదని ఆయన అన్నారు. శ్రీ వి. వెంకటస్వామినాయుడు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

శ్రీ నూతులపాటి జోసెఫ్
ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన సభ్యులు.

నెల్లూరు జిల్లాలో సారాబట్టీలపై దాడులు

నెల్లూరు, ఏప్రిల్ 2: ఎక్సైజ్‌డిప్యూటీ కమిషనర్ శ్రీ వి. గోపాలరావు, పర్సనల్ అసిస్టెంటు సి. వెంకటేశ్వర్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ కేశవరావు, శ్రీ వెంకట్రామిరెడ్డి, పిట్టంబరి కలసి నెల్లూరు తాలూకాలోని చింతారెడ్డిపాళెం, రాజుపాళెం, అనికేపల్లి, మదరాజుగూడూరు గ్రామాలపై దాడులు జరిపి 247 లీటర్ల కాచుసారాను 3120 లీటర్ల బెల్లంపూటను 3 బట్టీలను పట్టుకున్నారు. ఈ సందర్భంలో పదిమందిని అరెస్టుచేశారు. దర్యాప్తు సాగుతున్నది. (స్వ.వి.)

గుడివాడ ఎ. ఎన్. ఆర్. కళాశాలకు సినీనటుడు అక్కినేని భూరివిరాళం

పోస్టు గ్రాడ్యుయేట్ తరగతుల ప్రారంభంకోసం

గుడివాడ, ఏప్రిల్ 2: అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ఇరవై రెండవ వార్షికోత్సవ సభకు కళాశాల కార్యదర్శి శ్రీ కాజవెంకట్రామయ్య అధ్యక్షత వహించారు.

ప్రధాన అతిథి, తెలుగు అకాడమీ డైరెక్టర్ డా: పి. యస్. ఆర్. అప్పారావు మాట్లాడుతూ విద్య మేదస్సును, నాగరికత బాహ్యమైన నేపథ్యాన్ని పెంపొందించేకొద్దీ, హృదయ వికాసమునకు తోడ్పడే సంస్కృతి తగ్గునని, ప్రాచ్య సంస్కృతి వైభవాన్ని బహుముఖ సంస్కృతికావ్యోద్గ్రంథాలతో వివరించారు. త్యాగము—లోక సేవ సంస్కృతి పారమని నాగరిక నాటకములోని జీమూతవాహని వృత్తాంతాన్ని వివరించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా: ఎర్నేని వెంకటేశ్వరరావు వార్షిక నివేదికను సమర్పిస్తూ పోస్టుగ్రాడ్యుయేట్ క్షణ తరగతుల ప్రారంభ నిమిత్తం ప్రసిద్ధ నటులు, కళాశాల ప్రధాన దాత శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఒక లక్ష రూపాయలు మరల దానము చేయ విన్నవించినట్లు ప్రకటించారు. యీ ప్రాంతములోని వదాన్యులు భూరి విరాళములిచ్చి యీ సంకల్పాన్ని సఫలం చేయవలసిందిగా కోరారు.

సెక్రటరీ శ్రీ వేదం రామప్రభువు అతిథులను సభకు పరిచయం చేశారు. పురప్రముఖులు, అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో సభకు విచ్చేశారు.

విద్యార్థి సమితి ఉపాధ్యక్షులు శ్రీ డి. శాయిబాబు వందన సమర్పణతో సభ ముగిసినది. (స్వ.వి.)

రాజమండ్రి మునిసిపల్ బడ్జెట్ ఆమోదం

రాజమండ్రి, ఏప్రిల్ 2: రాజమండ్రి పురపాలక సంఘం వారు 1971—72 రివైజ్డ్ బడ్జెట్‌ను, 1972—73బడ్జెట్ అంచనాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

దుబారాను తగ్గించాలని శ్రీయుతులు ఎ. బి. నాగేశ్వరరావు, బేరి ముత్యాలు వాకాతాతారావు, వాకా అప్పల స్వామి ప్రభృతులు కోరారు. చాలా కాలంగా నిల్వఉన్న బకాయిల వసూలులో మునిసిపల్ కమ్యునిటల్ తోడ్పాటును కోరాలన్నారు. సకాలంలో గ్రాంటుల కోసం ప్రభుత్వాన్ని గట్టిగా అడగాలన్నారు (స్వ.వి.)

రాజ్యాంగం 25 వ సవరణ బిల్లు

ధృవీకరణ తీర్మానంపై శాసనసభలో చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2: భారత రాజ్యాంగం 25వ సవరణ బిల్లుపై పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన విధంగా ధ్రువీకరించే తీర్మానంపై నిన్న రాత్రి రాష్ట్ర శాసన సభలో ఆసంపూర్తిగా చర్చ జరిగింది.

ముఖ్యమంత్రి ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ సాంఘిక న్యాయ సాధనకు బిల్లు తోడ్పడినదని, ఆస్తికి సమానమయిన విలువను చెల్లించి నక్కర లేకుండా పెట్టుబడిదారుల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోనడానికి బిల్లు వీలుకల్పిస్తుందని అన్నారు.

శ్రీయుతులు శ్రీ కృష్ణ (సి. పి. ఐ.) అయ్యవు రెడ్డి (కాం) బిల్లును బలపరిచారు. శ్రీ వై. వెంకటరావు (స్వ) వ్యతిరేకించారు.

పోలకంపాడులో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం

మంగళగిరి, ఏప్రిల్ 2: మంగళగిరి పంచాయితీ సమితిలోని పోలకంపాడులో 90 మంది పిల్లలతల్లులకు, గర్భిణీస్త్రీలకు పాలు, గ్రోడిగుడ్లు యిచ్చే ఆహార కేంద్రాన్ని బి. డి. వో. శ్రీ ఎ. మోహనరావు ప్రారంభించారు. సర్పంచ్ శ్రీమతి పైడితల్లి అధ్యక్షత వహించారు. శ్రీ ఎల్. కనకయ్య స్వాగతం చెప్పారు. బి. ఎ. పి. ఆర్. ఒ శ్రీ ఎం. రామయ్య, మిస్. టి. ఆర్. శకుంతల, శ్రీమతి పి. సుశీలలు ప్రసంగించారు. ఈ ప్రత్యేక కేంద్రం నిర్వహణకు సమితికి పాలుకు ఏడు వేల రూపాయలు ఖర్చు అవుతుంది.

సంజీవనగర్‌లో రెండు గుడిసెలు దగ్ధం

కర్నూలు, ఏప్రిల్ 2: సంజీవనగర్‌లోని రెండు గుడిసెలు మొన్న సాయంత్రం రెండు గంటలకు అగ్నిప్రమాదానికి గురయినాయి. ఎట్టి ప్రాణనష్టం గాని పశు నష్టం గాని సంభవించలేదు. స్థానిక అగ్నిమాపక దళం వారు మంటలను ఆర్పివేశారు. (స్వ.వి)

ARS RTC

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

పారం ఎన్.టి.యు. (స్కీం నెం.46ఆఫ్72)

(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315 వ నిబంధన)

ప్రజా శ్రేయస్సును దృష్టిలో నుంచుకుని ఈ క్రింద తెలియ పర్చిన షెడ్యూలు I లోగల ప్రాంతము / మార్గములో సమర్థవంతంగాను, చాలినంతగాను, లాభదాయకంగాను, క్రమమైన పద్ధతిలో, రోడ్డు ప్రయాణ సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించుట అవసరమని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయపడింది.

ఈ మేరకు రాష్ట్ర రవాణా సంస్థ ఈ క్రింది IIవ షెడ్యూలు లోని పథకమును రూపొందించి, 1939 మోటారు వాహనముల చట్టంలోని 68 సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము యిందు మూలముగా ప్రకటించు చున్నది.

షెడ్యూలు I

1. పథకమునకు సంబంధించిన ప్రాంతము లేక మార్గము. — ఆదోని—పత్తికొండ, ఆదోని—ఆలేరు,

షెడ్యూలు II

1. మార్గము(బయలుదేరు స్థలము, గమ్యస్థానము, మార్గ మధ్యమున గలముఖ్య స్టేషన్లు, రూటు పొడవు. — (1) ఆదోని—పత్తికొండ, వయా ఆస్పరి (33 కి.మీ.), (2) ఆదోని—ఆలేరు (వయా), మొలగవల్లి (73 కి.మీ.)
2. ప్రాంతము (మార్గముల పేర్లు, బయలుదేరు స్థలములు, గమ్యస్థానములు, మార్గ మధ్యమున గల ముఖ్య స్టేషన్లు, రూటు పొడవు. — —
3. టవున్ సర్వీసు లేక మఫిషియల్ సర్వీసు లేక రెండూనా. — మఫిషియల్ సర్వీసు స్టేజి కారేజి.)
4. ఒక్కొక్కమార్గమున యితరవ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా మరియొక విధంగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ నిర్వహించదలచినగరిష్ట, కనిష్ట బస్సుల సంఖ్య. (ఎ) గరిష్ట సంఖ్య (బి) కనిష్ట సంఖ్య — ఈ క్రింది తెలిపిన పరిమితికి లోబడి యితరులను పూర్తిగా తొలగించి ఈ ఈ క్రింది సంఖ్యలో బస్సులు నడుపదలచియున్నది. అనుబంధములో చూపబడినది., సెలూను 31—51 సీటింగ్ కెపాసిటీ.
5. ఒక్కొక్కమార్గమున ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా మరియొక విధంగా తొలగించి రోడ్డు రవాణా, సంస్థ నడుపదలచిన గరిష్ట కనిష్ట ట్రిప్పుల సంఖ్య. (ఎ) గరిష్ట సంఖ్య (బి) కనిష్ట సంఖ్య — ఈ క్రింది తెలిపిన పరిమితికి లోబడి యితరులను పూర్తిగాతొలగించిఒక్కొక్క మార్గమున ఈ క్రింది సంఖ్యలో ట్రిప్పులు నడుప దలచి యున్నది. అనుబంధములో చూపబడినది.
6. సర్వీసుల మెయింటనెన్సుకు, ప్రత్యేక సందర్భములో ఏర్పాటుకై రిజర్వులో యుంచదలచిన బస్సుల సంఖ్య. — షెడ్యూలు సర్వీసులు నడుపుటకు అవసరమైన బస్సుల సంఖ్యలో 12½ శాతమును ప్రత్యేక సందర్భములలోను నడుపుటకు రిజర్వులో నుంచబడును.
7. బస్సులు నిలిపి యుంచుటకుమెయింటనెన్సుకు రిపేర్లకు చేయదలచిన ఏర్పాట్లు. — ప్రస్తుతంవున్న మరియు ఏ పి ఎస్ ఆర్ టి సి నిర్మించనున్న డిపోలలో బస్సులు నిలిపియుంచుటకు, మెయింటనెన్సుకు రిపేర్లకు ఏర్పాట్లు వుండగలవు.
8. ప్రయాణీకులకు చేయదగిన సదుపాయములు, సౌకర్యములు. — ముఖ్యమైన కూడలి ప్రాంతములలో బస్ స్టేషన్లు, వేచైడ్ షెల్టర్లు నిర్మించుట, వేసవి కాలములో త్రాగు నీటి ఏర్పాట్లు చేయుట వగైరా.
9. బస్సుల రాక పోకలు తెలిపే టైమ్ టేబుల్స్, మార్గంలో గల స్టాండులు పోల్టలందు ప్రదర్శించే ఏర్పాట్లు. — బస్‌స్టేషన్లు నిర్మించబడే ముఖ్య కూడలి ప్రాంతములలో టైమ్ టేబుల్ బోర్డులు ఏర్పాటు చేయబడును.
10. ప్రయాణీకులతోపాటు సరకులను కూడా అనుమతించెదరా! — ప్రయాణీకులు, వారి స్వంత లగేజితో పాటు వార్తాపత్రికల పార్శెళ్ళు మనుష్యులు వెంట రానటువంటి పార్శెళ్ళు తపాలా సంచులు అనుమతించెదరు.
11. రాష్ట్ర రవాణా సంస్థ యివ్వదలచిన యితర సమాచారము. — —

(సం.) కె. వి. ఎస్. సూర్యనారాయణ,
హెూదా : జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర రవాణా సంస్థ.)

సెషన్ : ముషీరాబాద్.
హైదరాబాద్—20,
తేదీ 20—3—1972.

స్కీము నెం. 46 ఆఫ్ 1972 కు అనుబంధము.

రూటు(బయలుదేరుస్థలం గమ్యస్థానం,మార్గంలో గల ముఖ్యస్టేషనులు)	రూటు దూరం కి.మీ.	రాష్ట్రరవాణా సంస్థనడుపదలచిన బస్సుల సంఖ్య		రాష్ట్రరవాణా సంస్థనడుపదలచిన ట్రిప్పుల సంఖ్య		
వ. నెం.		గరిష్ట సంఖ్య	కనిష్ట సంఖ్య	గరిష్ట సంఖ్య	కనిష్ట సంఖ్య	రిమార్కులు
1. ఆదోని—పత్తికొండ వయా, ఆస్పరి	33	1	3	2	5	ఈ క్రింది పరిమితులకులోబడి యితరులను పూర్తిగా తొలగించి
2. ఆదోని—ఆలూరు వయా—మొలగవల్లి	73			1	4	

గమనిక:—ఈ పథకమువలన: ఇతర రాష్ట్ర రవాణా సంస్థలు మరియు ఈ రూటులోగాని ప్రకటించిన రూట్లలోగాని 8.కి.మీ.కు మించని మఫిషియల్ సర్వీసు లేక టవున్ సర్వీసుకు స్టేజి క్యారేజి పర్మిట్లు కలిగిన వ్యక్తులు బాధించరు.

(సం) కె వి ఎస్ సూర్యనారాయణ,
హెూదా : జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌కోర్టుకార్పొరేషన్.
(రాష్ట్ర రవాణా సంస్థ.)

స్టేషన్ : ముషీరాబాద్,
హైదరాబాద్—20
తేది : 20—3—1972.

ARS RTC

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం ఎన్.టి.యు. (స్కీంనెం.37ఆఫ్1972)

1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలోని 315 వ నిబంధన)

ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఈ క్రింద తెలియపర్చిన I వ షెడ్యూలులోని ప్రాంతము/మార్గములో సమర్థవంతంగా చాలినంతగా, లాభదాయకంగా, క్రమమైన పద్ధతిలో రోడ్డు ప్రయాణసర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం కలదని రాష్ట్ర రవాణా సంస్థ భావిస్తోంది.

ఈ మేరకు రాష్ట్ర రవాణా సంస్థ ఈ క్రింది IIవ షెడ్యూలులోని పథకమును రూపొందించి 1939 మోటారు వాహనముల చట్టంలోని 68సి. సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఇందు ప్రకటించుచున్నది.

షెడ్యూలు I

1. పథకము ఉద్దేశించిన ప్రాంతము లేక మార్గం. — కర్నూలు— ఓర్వికల్

షెడ్యూలు II

1. మార్గం (బయలుదేరు స్థలం, గమ్యస్థానం, మార్గ మందలి ముఖ్య స్టేషన్లు, రూటు పొడవు.) — కర్నూలు నుండి ఓర్వికల్ (వయా) కోడుమూరు, కారవేముల 64.0 కి.మీ.
2. ప్రాంతం: (రూట్ల పేర్లు, బయలుదేరు స్థలములు, గమ్యస్థానములు, మార్గంలో గల ముఖ్య స్టేషన్లు, రూటు పొడవు.) — —
3. టవున్ సర్వీస్ లేక మఫిషియల్‌సర్వీసు లేక రెండూనా. — మఫిషియల్‌సర్వీసు(స్టేజి కారేజిసర్వీసు.)
4. ఒక్కొక్కమార్గమున ఇతరవ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక మరియొక విధంగా మినహాయించి రోడ్డు రవాణా సంస్థ నడుపదలచిన గరిష్ట కనిష్ట బస్సుల సంఖ్య. (ఎ) గరిష్ట సంఖ్య (బి) కనిష్ట సంఖ్య (సి) సమూనా (డి) కెపాసిటి — ఈ క్రింది వివరించిన పరిమితులకు లోబడి యితర వ్యక్తులను పూర్తిగా తొలగించి ఈ క్రింది సంఖ్యలో బస్సులు నడుప దలచి యున్నది. 3 బస్సులు 1 బస్సు సెలూను 31—51 సీటింగ్ కెపాసిటీ.
5. ఒక్కొక్క మార్గమున ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక మరియొక విధంగా మినహాయించి, రాష్ట్ర రవాణా సంస్థ నడుపదలచిన గరిష్ట కనిష్ట ట్రిప్పుల సంఖ్య (ఎ) గరిష్ట సంఖ్య (బి) కనిష్ట సంఖ్య — ఈ క్రింద వివరించిన పరిమితులకు లోబడి ఇతర వ్యక్తులను పూర్తిగా మినహాయించి ఈ క్రింది సంఖ్యలో ట్రిప్పులను నడుప దలచి ఉన్నది. 8 రవుండ్ ట్రిప్పులు 2 రవుండ్ ట్రిప్పులు.
6. సర్వీసుల మెయింటనెన్స్‌కు, ప్రత్యేక సందర్భములో నడుపుటకు రిజర్వులో ఉంచదలచిన బస్సుల సంఖ్య — షెడ్యూలు సర్వీసులు నిర్వహణకు అవసరమయ్యే బస్సుల సంఖ్యలో 12½ శాతమును ప్రత్యేకసందర్భములలో నడుపుటకు రిజర్వులో ఉంచబడును.
7. బస్సులు నిలుపుటకు,మెయింట నెన్స్‌కును మరామతులకుచేయుఏర్పాట్లు. — ప్రస్తుతం ఉన్న డిపోలు మరియు ఏ పి ఎస్ ఆర్ టి సి నిర్మించే క్రొత్త డిపోలలో బస్సులు నిలుపుటకు, మెయింటెనెన్సుకు,మరామతులనుఏర్పాట్లుఉండగలవు.
8. ప్రయాణీకులకు చేయు వసతులు, సౌకర్యములు. — ముఖ్య కూడలి ప్రాంతంలలో బస్ స్టేషనులు, వేచైడ్ షెల్టర్లు నిర్మించబడును. వేసవి కాలములో ముఖ్య స్థలములో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.
9. బస్సుల రాక పోకలు తెలుపు టైమ్ టేబుల్స్ బస్సు స్టాండు లందు,పోల్టలందు ప్రదర్శించే ఏర్పాట్లు — ముఖ్యకూడలి స్థలములలో బస్సు స్టేషనులు నిర్మించు ప్రదేశములో టైమ్‌టేబుల్ బోర్డులు ఉంచబడును.
10. ప్రయాణీకులతో పాటు సరుకులను కూడా అనుమతించెదరా? — ప్రయాణీకులు వారి స్వంత లగేజితో పాటు, వార్తాపత్రికల పార్శెళ్ళు, మనుష్యులు వెంట రానటువంటి పార్శెళ్ళు తపాలా సంచులు అనుమతించెదరు.
11. రాష్ట్ర రవాణా సంస్థ యివ్వదలచిన మరి యేదైని సమాచారము. — —

(సం) కె. వి. ఎస్. సూర్యనారాయణ,
హెూదా : జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్
రాష్ట్ర రవాణా సంస్థ

స్టేషన్ : ముషీరాబాద్
హైదరాబాద్
తేది 20—3—1972.

గమనిక:—ఈ రూట్లకు సంబంధించి ఇతర రాష్ట్ర రవాణా సంస్థలను మరియు ఈ రూటుకు సంబంధించి లేక లోగడ ప్రకటించిన రూట్లకు సంబంధించి 8.కి.మీ. మించని మఫిషియల్ సర్వీసు లేక టవున్ సర్వీసులకు స్టేజి క్యారేజి పర్మిట్లు కలిగి యున్న యితర వ్యక్తులను ఈ పథకము బాధించదు.

గుడివాడ మునిసిపాలిటీ

ప్రకటన

1965వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షను 83 ననుసరించి ప్రకటన.

ఇందు మూలముగా యావన్మందికి తెలియ జేయడమేమనగా 1965వ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షను 81 2) ననుసరించి ది: 28—2—72 నెం. 504రు తీర్మానములో గుడివాడ మునిసిపల్ పరిధుల్లోని వాహనములు మరియు జంతువుల పైన సదరు చట్టములోని 103, 113 మరియు గవర్నమెంటు వారిచే జారీ చేయబడిన నిబంధనల మేరకు సంవత్సరపు ప్రాతిపదికపై 1—4—72 తేదీ నుండి వాహనములు మరియు జంతువులపై పన్ను విధించుటకు ఉద్దేశించి సదరు ఉద్దేశ్యమును 81 (2) సెక్షను ననుసరించి యీ పట్టణములో 28—2—72 నను మరియు ఆంధ్రపత్రిక దినపత్రికలోను ప్రకటించిన తేదీ లగాయతు ఒక మాసము రోజుల లోపల పై విధముగా విధింపబోవు వాహనములు మరియు జంతువుల పై విధించబోవు పన్నులపై ఆక్షేపణలు గాని సంపాలుగాని గుడివాడ మునిసిపల్ కౌన్సిలువారి పరిశీలన కొరకు మునిసిపల్ కమీషనరుగార్కి దాఖలు చేసుకొన వచ్చునని ప్రకటింపబడియున్నది.

పై నిర్ణయించిన గడువులోపల అందిన ఆక్షేపణలు కౌన్సిలువారు పరిశీలించి ది: 31—3—72 తేది: నెం. 594రు గల తీర్మానములో భాగపరచి యున్నారు.

జంతువుల — వాహనములపై పన్ను

ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము సెక్షను 103, 113ల ననుసరించి ది: 1—4—1972 నుండి విధించబడు సంవత్సరవారి జంతువుల వాహనముల పన్ను.

వ. నెం.	వివరములు	సంవత్సరపు పన్ను ప్రస్తుతపు రేటు	సంవత్సరపు పన్ను ది: 1—4—72 నుండివిధించబడుపన్ను
1.	స్ప్రింగులతోగాని, స్ప్రింగులలాగా ఉపయోగింపబడే యితర ఉపకరణములుకలిగియుండి, ఒకటిగాని లేక అంతకుమించిగాని జంతువులచే లాగబడు 4 చక్రముల వాహనము.	ప్రైవేటు రు. 30—00 అద్దెకు(టాక్సీ) రు. 30—00	రు. 30—00 రు. 50—00
2.	స్ప్రింగులతోగాని, స్ప్రింగులలాగా ఉపయోగింపబడే యితర ఉపకరణములు కలిగియుండి ఒకటి గాని లేక అంతకు మించిగాని జంతువులచే లాగబడు రెండు చక్రచక్రముల వాహనము	ప్రైవేటు రు. 10—00 అద్దెకు (టాక్సీ) రు. 10—00	రు. 10—00 రు. 15—00
3.	ప్రతి సైకిలు రిక్షా ఒకటికి (పాంత దారుని దారునిచే లాగబడు రిక్షా తప్ప)	టాక్సీ రు. 9—00	రు. 15—00
4.	ప్రతి బైసికిల్ ఒకటికి	టాక్సీ రు. 4—00	రు. 6—00
5.	పిల్లల పెరాంబ్యులేటరు లేక గోకార్టు కానటువంటి స్ప్రింగులు లాగ ఉపయోగపడే యితర పరికరములు గల యితర వాహనములు కూడా కలుపుకొని వాహనము 1కి	ప్రైవేటు రు. 6—00 అద్దె (టాక్సీ) రు. 6—00	రు. 6—00 రు. 6—00
6.	ప్రతి ఏనుగు 1 కి.	రు. 24—00	రు. 24—00
7.	ప్రతి ఒంటె 1 కి	రు. 12—00	రు. 12—00
8.	ప్రతి గాడిద 1కి	రు. 1—00	రు. 1—00
9.	ప్రతి పంది 1 కి	రు. 1—00	రు. 1—00
10.	ప్రతి మేక 1 కి	రు. 1—00	రు. 1—00
11.	ప్రతి కుక్క 1 కి	రు. 1—00	రు. 1—00

నోటు :—ప్రతి వాహనమునకు, బండికి, జంతువునకు 0—12 సైజుగల నంబరింగు ఫీజు అదనముగా వసూలు చేయబడును.

(సం) పి. నాగేశ్వరరావు
కమీషనరు,
గుడివాడ మునిసిపాలిటీ.

పురపాలక సంఘ కార్యాలయము,
గుడివాడ, ది: 31—3—1972.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

ఈ క్రింది తెలిపిన గ్రూపులపెద్ద యందు ఆయా గ్రూపులు కెదురుగా తెలియ పర్చిన కాలములో ప్యూయల్‌హాండింగ్, ఆష్‌హాండింగ్, సిండర్ పికింగ్ పనులకు కలిపి సంయుక్తంగా ఒక్కొక్క గ్రూపుకు వేర్వేరుగా సీలువేసిన టెండర్లను 19—4—1972 న 3గంటలవరకు ఈ క్రింది సంతకపు దారువిచే కోరబడు చున్నవి.

గ్రూపు	చెల్లించవలసినధరావతు రు.	కాంట్రాక్టు సుమారు విలువ రు.	కాంట్రాక్టు కాలపరిమితి
BZA గ్రూపు			
(ఎ) BZA ప్యూయల్ &ఆష్ హాండ్లింగ్		13,37,000	1.6.72 నుండి
(బి) TEL ప్యూయల్ &ఆష్‌హాండ్లింగ్	10,000	1,02,600	31.5.75 వరకు
(సి) MTMఆష్‌హాండింగ్		11,000	
మొత్తం		14,50,600	
BTTR గ్రూపు			
BTTR ప్యూయల్ &ఆష్‌హాండ్లింగ్	10,000	3,61,000	1.6.72 నుండి 31.5.75 వరకు
RJY గ్రూపు			
(ఎ) RJY ప్యూయల్&ఆష్‌హాండ్లింగ్			1.7.72 నుండి
(బి) BVRM ప్యూయల్&ఆష్‌హాండ్లింగ్	10,000	6,48,000	30.6.75 వరకు
(సి) COA ప్యూయల్&ఆష్‌హాండ్లింగ్			
DK గ్రూపు			
(ఎ) DKD ప్యూయల్&ఆష్ హాండ్లింగ్			
(బి) NDL ప్యూయల్&ఆష్ హాండ్లింగ్			1.6.72 నుండి
(సి) GNT ప్యూయల్& ఆష్ హాండ్ల

రాజ్యసభ ఎన్నికలలో

రాజ్‌నారాయణ్, ఖోబ్రగడేల ఓటమి

34 స్థానాలలో కాంగ్రెస్‌కు 5, డి.ఎం.కె.కు 4 నికర లాభం : 8న 38 స్థానాలకు ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 నిన్న అయిదు రాష్ట్రాలనుంచి, ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంనుంచి రాజ్యసభకు 34 స్థానాలకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ అయిదు స్థానాలను, డి. ఎం. కె. నాలుగు స్థానాలను నికరంగా లాభం పొందాయి.

మరో 11 మంది 38 మంది సభ్యులకు ఈ నెల 8న ఎన్నిక జరుగుతుంది. రాజ్యసభలో మొత్తము 72 మంది సభ్యులు రిటైర్ అయ్యారు.

యు. పి. నుంచి ఎన్నికయినవారిలో కేంద్ర విద్య, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ (కాం.) ఉన్నారు. మహారాష్ట్ర నుంచి జరిగిన ఎన్నికలలో రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ బి. వి. కేశ్‌కర్‌గడే (రిపబ్లికన్) వోడిపోయారు. ఈయన పదవీకాలం నేటితో పూర్తి అవుతుంది. ఈయనపై పోటీ రిపబ్లికన్ అభ్యర్థి శ్రీ ఎన్. హెచ్. కుంభారేసు కాంగ్రెసు పార్టీ నమర్థించింది. ఈయన నెగ్గారు.

యు. పి. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లలో కాంగ్రెసుపార్టీ అధికార అభ్యర్థులు లోపాటు, ఆ పార్టీ సమర్థించిన ఇతర పార్టీల అభ్యర్థులు అంతా నెగ్గారు.

యు. పి.లో కాంగ్రెసుపార్టీ అభ్యర్థులు ఎనిమిదిమంది నెగ్గారు. తక్కిన మూడు స్థానాలలోను సంస్థా కాంగ్రెసు, బి. కె. డి. జనసంఘం అభ్యర్థులు నెగ్గారు.

కాంగ్రెసుపార్టీ, డాక్టర్ జెడ్. ఎ./అహమ్మద్ (సి. పి. ఐ.) ను తన పార్టీ అభ్యర్థిగా పరిగణించింది. ఆయన కూడా నెగ్గారు.

యు. పి. సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బనార్సీదాస్, జనసంఘ అభ్యర్థి శ్రీ నాంప్రకాశ్‌త్యాగి, బి. కె. డి. అభ్యర్థి శ్రీ ఎం.ఎస్. ఒబెరాస్ నెగ్గారు.

రాజ్యసభ ఎన్నికలలో సోషలిస్టు పార్టీ పోటీకలుకు కారకుడైన పాటి సోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ రాజనారాయణ్ కూడా అయిదుగురు అభ్యర్థులు వోడిపోయారు. సోషలిస్టుపార్టీ అధికార అభ్యర్థి శ్రీ శ్రీపత్రపై శ్రీ రాజనారాయణ్ పోటీ చేశారు.

తమిళనాడులోని ఆరు స్థానాలలోను అయిదు స్థానాలను డి. ఎం. కె. గెలుచుకొంది. మిగిలిన స్థానాన్ని డి. ఎం. కె. పొత్తుగల ముస్లింలీగ్ గెలుచుకుంది. ఇంతవరకు ఈ ఆరు స్థానాలలోను రెండు సంస్థా కాంగ్రెసు, కాంగ్రెసు, డి. ఎం. కె., స్వతంత్ర, కంటెస్టెంటులకు ఒక్కొక్క స్థానం ఉన్నది.

ఆకాశవాణి

మంగళవారం ఏప్రిల్ 4

హైదరాబాద్—ఎ

(405.4 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)
కడప (333.3 మీటర్లు)

పా—5.30 నుండి రా 10.30 వరకు

ఉ—6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యసంగీతం 7.15 గానమధుర 7.45 సంకీర్తనం 8.20 విజయవాడ వలె మా—12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వాద్యగోష్ఠి 1.30 మనోవాణి

సా:—5.30 జి. మీవాణి 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.00 అనగ అనగ 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.45 లలితసంగీతం 8.00 చిత్రగీతావళి. 8.15 చిత్రసీమ 8.30 లయ విన్యాసం 8.45 నాటిక 9.15 విజయవాడ వార్త 10.30 జనగణమన

హైదరాబాద్—బి

(217.4 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లాతేరేనామ 7.05 లలితసంగీతం 7.20 పాశ్చాత్యసంగీతం 7.30 నేటి కార్యక్రమము 7.35 ఫిల్మ్‌గానే 7.45 రేడియో కళాశాల 8.10 హిందూస్థానీ సంగీతం 8.25 చిత్రసీమ 9.00 శాస్త్రీయ సంగీత్

మ:—2.00 ఎస్. ఎస్. రతన్ జంకర్ 2.20 ఫిల్మ్‌గానే 2.30 స్త్రీలకు

సా:—5.30 హిందూస్థానీ సంగీతం 5.45 చిత్రసీమ 6.10 రంగుల తెర 6.40 ఫిల్మ్‌గానే 7.05 కర్ణాటక సంగీతం 7.50 క్రీడా సమీక్ష 8.05 ప్రసంగం 8.25 హిందూస్థానీ సంగీతం 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ

(355.1 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)
ఉ:—6.00 నుండి 9.00 వరకు
మ:—11.45 నుండి 2.30 వరకు

ఉ:—5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 వసోదగేయాలు 7.15 లయవిన్యాసం 7.30 వాద్యబృందం 7.45 సంగీత శిక్షణ 8.20 వయోలిన్

మ:—11.45 చిత్రతరంగిణి 12.05 జాన్‌పిగ్గిన్స్ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడివంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 మనోవాణి 2.10 చిత్రతరంగిణి.

సా:—5.30 కె. ఎల్లమందరాజు—వయోలిన్ 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 కర్ణాంత 6.55 కబుర్లు 7.15 వంటసీమలు 7.40 ధరలు,వాతావరణం 9.15 నూకల చినసత్యనారాయణ 10.30 జనగణమన

మద్రాస్—ఎ

(416.4 మీటర్లు)

ఉ:—5.55 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.25 రాజం 7.45 వల్లియూర్ గురుమూర్తి 9.04 చిత్రగానం

మ:—12.00 ప్రత్యేక కార్యక్రమాలు. 12.04 హైమవతి త్యాగరాజన్ 12.50 ఎస్. రమణి 1.04 స్త్రీలకు 1.30 చిత్రగానం 2.10 వాద్యగోష్ఠి

సా:—5.00 ప్రకటనలు 5.04 ఎ. ఎస్. అనంతగోపాలన్ 6.30 రూపకం 6.55 చిత్రగానం 8.04 రాగం, తానం, పల్లవి 8.35 వాద్యసంగీతం 8.55 మెల్లిసై 9.15 కొత్త గేయాలు 9.30 పెయింట్‌తామస్ 10.30 హిందూస్థానీ సంగీతం 11.04 జనగణమన.

"ఆంధ్రబ్యాంక్ ఆఫీసర్‌ల సంఘం" కొత్తగా ఏర్పాటు

(ఆంధ్రప్రతిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : ఆంధ్ర బ్యాంకుకు ఆంధ్రలో మొత్తం 200 బ్రాంచీలున్నాయి. ఈ బ్యాంకు శాఖలలోని ఆఫీసర్‌లు, వేరే ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దీనిని వారు ఆంధ్ర బ్యాంక్ ఆఫీసర్‌ల సంఘం అని పిలుస్తున్నారు.

ఈ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. గాంధి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘంలో అనుబంధంగల ఉద్యోగులు ఆంధ్ర బ్యాంకు యాజమాన్యంలో అందోళన చేస్తున్నారు అని ఈ ఆందోళన ఆఫీసర్‌ల కోరికలను పరిష్కరించే నిమిత్తము ఎంత మాత్రం కాదు అని అన్నారు.

ఇటీవల ఏర్పాటైన ఆఫీసర్‌ల యూనియన్ అవార్డ్ స్టాఫ్ యూనియన్‌తో కలసిపోవాలని నిర్ణయం తీసుకున్నది. దీనికి అధిక సంఖ్యలో ఆఫీసర్లు సరాలు చేశారు. ఇప్పుడు ఈ ఆఫీసర్‌లు వేరే ఆసోసియేషన్‌గా ఏర్పడ్డారు. ఇందులో ఇంతవరకు 170 మంది అధికారులు చేరారు. బ్యాంకు నమ్మి పట్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బంది పట్ల వారికి సానుభూతి ఉన్నది అని, తమ సమస్యలను మేనేజిమెంట్ తమ సంఘంతోనే చర్చించాలి అనుకున్నది కనుక తమకేసీ మానేజిమెంట్‌తో వైరం లేదు అని కూడా కార్యదర్శి శ్రీ వి. జె. గాంధి చెప్పారు.

రాజకీయ ప్రభావంలేని స్వతంత్ర యూనియన్లకు ప్రభుత్వము సహాయం చేయాలని ఆయన అన్నారు.

శ్రీ ఇస్మాయిల్‌పై హక్కుల తీర్మానం

శాసనసభలో సభాపతిచే త్రోసివేత

(ఆంధ్రప్రతిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : కాంగ్రెసు పోరులకు ఆందుబాటులో లేకుండా అరికట్టుతామని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు వేసినట్టుగా చెప్పబడే ప్రకటనపై పి. సి.సి అధ్యక్షుడు శ్రీ మహమ్మద్‌ఇస్మాయిల్ - పై శాసన సభలో ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన హక్కుల తీర్మానాన్ని సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న త్రోసిపుచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు చేసినట్టుగా చెప్పబడే ప్రకటన ద్వారా ప్రజా సేవకులు ప్రజల పట్ల తమ కర్తవ్య నిర్వహణ జరుపకుండా అడ్డు తగల డానికి ఆయన యత్నిస్తున్నారని శ్రీయుతులు సి. వి. కె. రావు (ఇం) ఎ. శ్రీరాములు (ఇం) బి. రత్నప్రభావతి (స్వ) టి. పురుషోత్తమరావు (టి. పి. ఎస్.) శ్రీమతి ఈశ్వరీబాయ్ (టి. పి. ఎస్.)లు ఆరోపించారు. ఆయన ప్రజలను బెదరించడమే కాదు సభలోని సభ్యుల హక్కులకు భంగం కలిగించారని కూడా వారు ఆరోపించారు.

హక్కుల భంగం కలుగ చేయడానికి పార్లమెంటు సభ్యునిపై చేసే దోషణ ఆతని శీలానికి సంబంధించినదిగా గాని, సభ్యునిగా ఆతని సామర్థ్యానికి సంబంధించినదిగా గాని ఉండాలి. అంతే కాదు సభలో జరిగిన కార్యకలాపాల ఆధారంగా ఆ నిందారోపణ ఉండాలి అని సభాపతి అన్నారు సభ్యుని హోదాలో యింకకుమించిన అంశాలపై నిందారోపణ హక్కుల భంగంగాని, సభాధిక్కారణ కానేకాదు అని అన్నారు.

అయితే మామూలు ప్రసంగాలలోను, ప్రాంతాలలోను సభపై గాని, సంఘాలపై గాని, సభ్యులపై గాని చేసే దూషణలు సూత్రరీత్యా హక్కుల భంగం కిందకు వస్తాయి. అలాంటి చర్యలు సభాకార్యకలాపాల నిర్వహణలో అంతరాయం కలిగించ వచ్చు. వాటికి యివ్వవలసిన గౌరవాన్ని తగ్గించ వచ్చు.

హక్కు భంగం సాంకేతికంగా సభాధిక్కారం కిందకు వచ్చే వాటిపై తీవ్రమైన విషయంగా పరిగణించడం సభాహుందా తనానికి తగినది కాదని గతంలో అనేక సందర్భాలలో భావించారన్నారు.

సాంకేతికంగా సభాధిక్కారం గావించే ప్రత్రికటనను పరిగణనలోనికి తీసుకోవడం సభ హుందాతనానికి తగినది కాదని మత్తయ్య కేసులో లోక్‌సభ హక్కుల సంఘం వారు పేర్కొన్నారని సభాపతి అన్నారు. అలాంటి అనుచితమైన వాటిని, విచక్షణాలేమిని, విస్మరిస్తే తన హుందా తనాన్ని చూసుకోవచ్చునని అన్నారు.

ఎలాంటి పరిస్థితులలో ఆ ప్రకటన ఒక ఎన్నికల సందర్భంగా చేసినది పరిగణనలోకి తీసుకుంటూ అది శాసన సభలో సభ్యుల కార్యకలాపాలకు భంగం కలిగిస్తుందని తాము భావించడం లేదని భావతి అన్నారు. అలాంటి ప్రకటనల పట్ల సభ్యులు మరీ అంతమున్నత సమ్మక్కులుగా ఉండరాదన్నారు. దానిని పరిగణలోకి తీసుకోకుండా సభ్యుల సభాగౌరవం చూసుకోవడం మంచిదన్నది తమ అభిప్రాయంగా పేర్కొన్నారు.

మిర్చి, బెల్లం, పత్తి నిల్వలు ఎగుమతికి ప్రభుత్వ చర్యలు

శాసనసభలో మంత్రి మునిస్వామి వివరణ

(ఆంధ్రప్రతిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : అనకాపల్లిలో చేరుకుని పోయిన బియ్యం నిల్వలు, గుంటూరులో మిర్చి నిల్వలు, ఆదోనిలో ప్రత్తి నిల్వలు ఎగుమతికి రోహిదం చేయడానికి అవసరమైన రైల్వే వ్యాగనులను సమకూర్చడానికి సకల చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర మార్కెటింగ్ శాఖా మంత్రి శ్రీ దామోదరం మునిస్వామి నిన్న శాసన సభలో హామీ యిచ్చారు.

సర్వశ్రీ పి. వెంకటనారాయణ (కాం.) వి. పాలవెల్లి (కాం.), వంకా సత్యనారాయణ, వి. శ్రీకృష్ణ, ఎం.,వాసిరెడ్డి (కమ్యూనిస్టు)లు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై మంత్రి శ్రీ మునిస్వామి ఒక ప్రకటన చేస్తూ అనకాపల్లి మార్కెటింగ్‌కు గత ఏడాది 62,700 మెట్రిక్ టన్నుల బెల్లం రాగా, ఈ ఏడాది 1,07,600 మెట్రిక్ టన్నుల బెల్లం వచ్చిందని అన్నారు. ఉత్తరాది మార్కెట్‌కు ఎగుమతి చేసేందుకు, ఎగుమతిదారుల వద్ద ఇప్పుడు 10 నుండి 12 వేల మెట్రిక్ టన్నుల బెల్లం ఉందని అన్నారు. రైల్వే అధికారులు ఇంకా 308 వాగనులు సమకూర్చుతామని చేయవలసి ఉన్నదని చెప్పారు. వాగనులు శీఘ్రంగా సంపవలసిందని మార్కెట్ కమిటీ వారు సికింద్రాబాద్, విజయవాడ డివిజన్ల రైల్వే అధికారులకు వ్రాశారని మంత్రి పేర్కొన్నారు. మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టరు విజయవాడలో రైల్వే అధికారులను సంప్రదించారని, నిత్యావసర వస్తువుల రవాణా దృష్ట్యా ఏర్పడిన వాగనుల కొరత గురించి వారు వివరించారని మంత్రి చెప్పారు.

మూతలేని ఆరబెట్ వాగనుల బెల్లం స్పెషల్ పంపడానికి ఏర్పాటుచేయగా, ఆ రైలు సామర్లకోట చేరిన తర్వాత నిలివేయవలసి వచ్చిందని, మూతలేని వాగన్‌లలో బెల్లం రవాణా చేయడానికి అనకాపల్లి బెల్లం వర్తక సంఘం నిరాకరించిందని శ్రీ మునిస్వామి వివరించారు. రోజుకు 30 మూత ఉన్న వ్యాగనులు అనకాపల్లి పంపుతామని రైల్వే అధికారులు హామీ యిచ్చారని మంత్రి పేర్కొన్నారు.

గుంటూరులో మిర్చి నిల్వలు

గుంటూరులో మిర్చి నిల్వలు గురించి మంత్రి ఇలా చెప్పారు :— 1971 ఇదే కాలంలో రైల్వేవారు 143 వ్యాగనులు గుంటూరు సరఫరా చేయగా, ఈ ఏడాది ఇంతవరకు 1172 వాగనులు పంపారు. ఇంకా అక్కడ 420 వ్యాగనులు అవసరమని అంటున్నారు. రోజుకు 5 వ్యాగనులు పంపుతామని రైల్వేవారు హామీ ఇచ్చారు. ఈ నెలలో గుంటూరునుంచి నిల్వల ఎగుమతి పూర్తి కాగలదని అభిప్రాయపడుతోంది. బ్యాంకు ఉద్యోగుల సమ్మెవల్ల కూడా నిల్వలు పెరుగుతున్నట్లు చెప్పబడుతున్నది.

ఆదోనిలో ప్రత్తి నిల్వలు గురించి మంత్రి శ్రీ మునిస్వామి ఇలా వివరించారు :— 1971 అక్టోబరునుండి వ్యాపారులు కోరిన 24 వ్యాగనులు సరఫరా చేయబడినవి. వ్యాపారులు ఆదోని రైల్వేస్టేషనుకు అభ్యర్థన పెట్టుకున్న వారం రోజులలో వారికి వ్యాగనులు అందుతున్నాయి. ఎగుమతి చేసేలంత ప్రత్తి నిల్వలు లేవు.

వాగనులు సరఫరా బాధ్యత రైల్వేవారిది. వ్యవసాయోత్పత్తుల ఎగుమతికి అవసరమైన వాగనులు సరఫరా చేయటం మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రైల్వే అధికారులను సంప్రదిస్తున్నారు. బెల్లం మిర్చి నిలువలు ఎగుమతి త్వరితగతిని పూర్తి చేసేందుకు విరివిగా వాగనులు సరఫరా చేయవలసినదిగా రైల్వే బోర్డుకు వ్రాసినట్లు మంత్రి చెప్పారు.

శ్రీ పి. వి. రమణ (కాం) అంతకు ముందు మాట్లాడుతూ అనకాపల్లి నుండి బెల్లం ఎగుమతికి రోజుకు 50, 60 వాగనులు సరఫరా చేయాలన్నారు. మామిడి పండ్లు, సీజన్ పండ్లవుంటవి, అవి చెడిపోయి పదార్థమైనందున వాగనులు లేనందువలన వాటికి ప్రత్యామ్నం జస్తే, బెల్లం నిల్వలు పేరుకుపోగలవని ఆయన హెచ్చరించారు.

శ్రీ వి. సత్యనారాయణ (కమ్యూ) మాట్లాడుతూ మిర్చి ఎగుమతికాక రైతాంగం ఆందోళనకు గురి అవుతున్నారని అన్నారు.

శ్రీ మామిడాల నాగిరెడ్డి (కమ్యూ) మాట్లాడుతూ గుంటూరులో రు. 32 కోట్ల నిలువగల మిర్చి ఉన్నదన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుంటే రు. 2 కోట్ల నిలువగల సరుకు ఎగుమతి చేయడానికి వెంటనే, రు. 32 కోట్ల నిలువగల సరుకు ఎప్పుడు రవాణా అవుతుందని అడిగారు.

—:o:—

చండీఘర్, ఏప్రిల్ 2 : ఫిరోజ్‌పూర్ సమీపాన వలుగురు పాకిస్థానీ గూఢచారులను ఆరెస్టు చేయడం జరిగిందని సరిహద్దు భద్రతా దళం ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మసింగ్ నిన్న సాయంత్రం తెలియజేశారు.

"దక్షిణ వియత్నాంపై హనోయ్ దళాల దాడి"

శతఘ్ని దళాలు, రాకెట్ దళాల మద్దతుతో మూడు పదాతిదళాలు చొచ్చుకువచ్చినట్లు అధికార ప్రకటన

సైగాన్ ఏప్రిల్ 2 : ఉత్తర వియత్నాం నుండిన మూడు పదాతి దళాలు, మూడు శతఘ్ని రెజిమెంట్లు మద్దతుతో విప్పైనిక మండలం పైనుంచి దక్షిణ వియత్నాంపై దాడి చేసినవని దక్షిణ వియత్నాం ఉత్తర సైనిక ప్రాంతం కమాండర్ నిన్న రాత్రి తెలియజేశారు.

ఉభయ పక్షాల మధ్య కీలక పోరాటాలు సాగుతున్నవని, వేలాదిమంది కమ్యూనిస్టు సైనికులు పాటుల్లైనారని బనకల్ బువాంగ్ అవాన్‌లాకు నిన్న రాత్రి ఇక్కడ జరిగిన అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

విప్పైనిక మండలం దిగువన గల యుద్ధరంగాన విమానం మీద వెళ్లి దాడి జరిపిన తరువాత ఆయన ప్రకటన విడుదల చేయబడింది.

మూడు శతఘ్ని రెజిమెంట్లు, భూమి నుంచి ఆకాశంలోకి రాకెట్లు ప్రయోగించే సిబ్బంది మద్దతుతో ఉత్తర వియత్నాం నుండిన మూడు పదాతి దళాలు దక్షిణ వియత్నాంలోకి చొచ్చుకు వచ్చినవని జనరల్ పేర్కొన్నారు.

వేలాది తాత్కాలిక ఉద్యోగుల తొలగింపు

రాష్ట్రప్రభుత్వయత్నం: సిబ్బందిసంఘఆందోళన

(ఆంధ్రప్రతిక ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 2 : వోవర్ డ్రాఫ్టు పరిస్థితి కారణంగా తాత్కాలిక ఉద్యోగులలో పదునొక్కర శాతం మందిని రిట్రెంచి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వ తాత్కాలిక ఉద్యోగుల సంఘం పేర్కొన్న ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

దీర్ఘ కాలంగా సర్వీసులో వున్న వేలాది మంది ఉద్యోగులు ప్రభుత్వము తలపెట్టిన ఈ చర్య కారణంగా ఉపాధి కోల్పోతారని సంఘం సహకార అధ్యక్షుడు శ్రీ ఎం. ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. సూర్యనారాయణ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఖర్చులో పొదుపు సాధించాలన్న నిర్ణయం ప్రశంసనీయమేనని కాని తాత్కాలిక ఉద్యోగులను తొలగించాలన్న ఆలోచన మానవీయ దృష్టితో కూడినది కాదని, వారు అన్నారు. ఈ ఉద్యోగుల తొలగింపు వల్ల మిగిలేది సాలీనా 8 లక్షల రూపాయలకు మించదని, ప్రభుత్వం తలపెట్టిన ఖర్చు తగ్గింపులో ఇది చాలా స్వల్ప మొత్తమని వారు వివరించారు.

రిట్రెంచిమెంటును విరమించి, తాత్కాలిక ఉద్యోగులను తీవ్రమైన మానవీయ సంక్షోభం నుంచి రక్షించవలసిందని వారు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు విజ్ఞప్తి చేశారు.

129 వీరచక్రాలు, 21 శవుర్యచక్రాలు రాష్ట్రపతిచే ప్రదానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : ఇటీవల జరిగిన భారత్—పాక్ యుద్ధంలో శవుర్య సాహసాలు ప్రదర్శించినందుకుగాను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రత్యేక ఉత్సవంలో 129 మందికి వీర చక్రాలు, 21 మందికి శవుర్య చక్రాలు ప్రదానం చేశారు.

ఇందులో 82 వీర చక్రాలు, ఒక శవుర్య చక్రం మరణించిన సైనిక సిబ్బంది వారసులకు యివ్వబడ్డాయి. వాటిలో చాలా భాగం మృతుల భార్యలచే స్వీకరించబడ్డాయి. కొంత మంది విషయంలో వృద్ధులైన తల్లిదండ్రులు, అన్నగార్లు, వాటిని స్వీకరించారు.

ఉపరాష్ట్రపతి శ్రీ హకీమ్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె మంత్రివర్గ సహచరులు సభకు హాజరయ్యారు.

ఇద్దరు వైమానిక అధికారుల సర్వీసు పొడిగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : వైమానిక సిబ్బంది ఉపప్రధానాధికారి ఎయిర్ మార్షల్ ఇవేవేన్‌సింగ్, పశ్చిమ వైమానిక విభాగం అధిపతి ఎయిర్ మార్షల్ ఎం. ఎం. ఇంజనీర్‌లకు సర్వీసు పొడిగించబడిందని తెలుస్తున్నది. వారు ఆ పదవులలో నిర్వహించడం ప్రారంభించి మొన్నటితోనాలుగుసంవత్సరాలుపూర్తయ్యాయి. వారి సర్వీసు ఎంతకాలం పొడిగించబడిందో తెలియ రాలేదు.

వైమానిక సిబ్బంది డిప్యూటీ అధికారి ఎయిర్ మార్షల్ హెచ్. ఎస్. చటర్జీ నాలుగు సంవత్సరాల సర్వీసు మొన్ననే పూర్తయి పదవి నుంచి రిటైరయినారు.

ప్లెబిసైట్ ఫ్రంట్, పొలిటికల్ కాన్ఫరెన్స్, నాయకుల విడుదల

కాశ్మీర్‌లో

జమ్మూ, ఏప్రిల్ 2 : కాశ్మీరు పొలిటికల్ కాన్ఫరెన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ మొయి యుద్దీన్‌కారాను నిన్న సాయంత్రం ప్రత్యేక జైలునుంచి విడుదల చేశారు.

నిషేధించబడిన ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకులయిన శ్రీ బులంద్‌ఖాన్, శ్రీ అబ్దుల్ రషీద్‌ను కూడా శ్రీ కారాతోపాటు విడుదల చేశారు.

భద్రతా చట్టం క్రింద మూడు రెండు నెలల క్రిందట వారిని అరెస్టు చేయటం జరిగింది.

మిగిలిన 161 మంది డిటెన్యూలను నిన్న రాత్రి జమ్మూ, శ్రీనగర్ జైళ్ల నుంచి విడుదల చేస్తున్నట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

సంచార భూసార పరిశోధనాలయం

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటునకు ఎరువులసంస్థ ప్రయత్నం

బొంబాయి, ఏప్రిల్ 2 : ఆంధ్రప్రదేశ్‌లో సంచార భూసార పరీక్షా పరిశోధన శాలను ఏర్పాటుచేయాలని భారత ఎరువుల సంస్థ ప్రయత్నం చేస్తున్నది.

ఎరువుల సంస్థ ట్రాంబే విభాగం జనరల్ మేనేజర్ శ్రీ దురీదీప్‌సింగ్ నిన్న ఈ విషయాన్ని పత్రికల విలేకరులతో చెప్పారు. 1971—72లో ట్రాంబే విభాగం రు. 1.6 కోట్లకు పైగా లాభం సంపాదించింది. ఇది ఆ క్రిందటి సంవత్సరంకంటే రెండువుర రెట్లు ఎక్కువ అని ఆయన అన్నారు. ఈ సంవత్సరం నికర ఉత్పత్తి 2,05,000 టన్నులకు చేరిందని కూడా ఆయన తెలిపారు.

విరాళం లేకుండానే నీటి కొళాయిలు

ప్రభుత్వ ఉత్తర్వుల వచ్చేదాకా కొనసాగాలని మునిసిపల్ కౌన్సిల్ పునరుద్ఘాటన

విజయవాడ, ఏప్రిల్ 2 : ప్రభుత్వం నుండి, విరాళం రు. 250లు తెప్పిస్తేగాని ఇళ్లకు నీటి కొళాయిలు ఇవ్వవద్దని నిర్దుష్టమైన ఉత్తర్వుల వచ్చే దాకా కౌన్సిలు ఇదివరలో నిర్ణయించినట్లు, విరాళం ఏమీ లేకుండానే ఉచితంగా నీటి కొళాయిలు ఇవ్వవలసినదిగా పునరుద్ఘాటిస్తూ నిన్న జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఏకగ్రీవముగా తీర్మానించింది.

ది. 24.9.41 న కౌన్సిల్ ఉచితంగా నీటి కొళాయిలు ఇవ్వవలసినదిగా తీర్మానించిన తరువాత కొందరు అర్హీదారులు కొత్త నీటి కొళాయిలు మంజూరు చేసే నిమిత్తం రు. 250 ల విరాళం వ్యవహారానికి ముందుకు వచ్చారని ప్రస్తుత మునిసిపల్ పరిపాలన శాఖ డైరెక్టరు వద్ద నుండి గాని లేక ప్రభుత్వంనుండి గాని నీటి కొళాయిలు మంజూరు విషయంలో ఉత్తర్వు వచ్చే దాకా రు. 250 లు వసూలు చేసి కొత్త పనులు మంజూరు చేయవలసిందని ఉత్తర్వులు జారీ చేసినట్లు ది 15—12—71 గల ఆఫీసు నోటీసును సభవారు నిన్న సాక్ష్యంగా చర్చించారు.

శ్రీయుతులు శిరిపురపు కోటేశ్వరరావు, కె. రాజగోపాలరావు, బెల్లంపు శ్రీరాములు, డి. బ్రహ్మేశ్వరరావు, ఎస్. జోగారావు, పేటేటి రాజా, రామచంద్రరావు, డి. సుబ్బరామయ్యగారలు ఈ అంశంపై జరిగిన చర్చలో పాల్గొన్నారు.

మున్సిపాలిటీవారి స్వాధీనంలో ఉన్న 19 ఎకరాల 7103 చదరపు అడుగుల స్థలము కిమ్మతు ఎకరానికి 4000లు చొప్పున అయ్యే మొత్తాన్ని రద్దుపరచవలసినదిగా మున్సిపల్ కౌన్సిల్ చేసిన విజ్ఞప్తిని జిల్లా కలెక్టరు త్రోసిపుచ్చిన విషయాన్ని ఈ రోజు సమావేశంలో చర్చించి పురపాలకసంఘ ఆర్థిక పరిస్థితి ఇతర బాధ్యతల దృష్ట్యా ఆ మొత్తాన్ని కట్టలేమని తీర్మానించారు.

ఈ సమావేశానికి మునిసిపల్ చైర్మెన్ డాక్టర్ జి. పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు.

5వ ప్రణాళిక ముసాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 : అయిదవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా 1973 ఏప్రిల్ ఆఖరు నాటికి సిద్ధం చేయాలని తలపెట్టారు. అయిదవ ప్రణాళికను తయారు చేయడానికి ప్రణాళికా సంఘం నిర్ణయించిన తాత్కాలిక కార్యక్రమములో ఈ విషయం పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వాలకు సంపారు.

సైగాన్ బెదిరింపులకు భారత్ లొంగదు

అభిజ్ఞవర్గాల వెల్లడి: ప్రతీకార చర్య సమర్థనీయమేనని దౌత్యవర్గాల భావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : అంతర్జాతీయ పర్యవేక్షక బృందంలోని భారతీయ సిబ్బందిపై సైగాన్ ప్రభుత్వం విధిస్తున్న పరిమితులు, చేస్తున్న బెదిరింపులకు భారత్ బెదరిపోదని నిన్న డిక్కడ అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

సైగాన్ ప్రభుత్వము గైకొంటున్న చర్యలు 1954 జెనీవా ఒప్పందానికి విరుద్ధమనీ, ఈ పరిమితులు పర్యవేక్షక సంఘం పని స్తంభింప జేస్తున్నాయనీ వీరు అన్నారు.

భారతీయ సిబ్బంది వియంటియేన్, హనోయ్‌లకు వెళ్లడంపైనా, సైగాన్ విధించిన ఆంక్షలు, దవుత్య సంబంధమైన పరుపాయాలు నిరాకరించడం పట్ల భారత్ ప్రభావంగా అభ్యంతరము పెడుతున్నటు కనిపిస్తున్నది.

ఈ పరిస్థితులలో ఇక్కడి దక్షిణ వియత్నామీయులపై భారత్ ప్రతీకార చర్య తీసుకోవడం పూర్తిగా సమర్థనీయమే నని, అయితే భారత్ హోర్మతో విగ్రహంతో వ్యవహరిస్తున్నదని దవుత పరిశీలకులు పేర్కొంటున్నారు.

ఆంధ్రదేశంలో గడచిన 60 ఏళ్ల సాంస్కృతిక చరిత్రకు శ్రీ నాగేశ్వరరావుపంతులు గారి దివ్య చరిత్ర ఒక ప్రతిబింబమని వర్ణించారు.

పంతులుగారు స్థాపించిన ఆంధ్రప్రతిక ద్వారా ఆంధ్రదేశములోని ప్రజలకు విజ్ఞానాన్ని అందజేశారని భారతి మాసపత్రిక ద్వారా సాహిత్య సేవ చేసిన పుణ్యమూర్తి అని జోహారులు అర్పించారు.

శ్రీయుతులు గురుబాబ్ వరసింహారావు ప్రభుత్వ హైమియోపతి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. కుటుంబరావు, లెక్చరర్ శ్రీ వేదం రామప్రభువు ప్రభృతులు మాట్లాడుతూ పంతులుగారు పురాణ పురుషులు, త్యాగమూర్తులు అని వర్ణించారు. పంతులుగారు స్వరాజ్యం రోజుల్లో అన్ని ఉద్యమాలకు ముందుండి నడిపించేవారన్నారు. పంతులుగారి సంపూర్ణ జీవిత చరిత్ర తయారు చేయవలసిన అవసరం ఎంతో ఉన్నదని, ఆయన జీవిత విశేషాలను ప్రతి ఆంధ్రుడు తెలుసుకొనవలసిన అవసరము ఉన్నదన్నారు.

జర్నలిస్టు శ్రీ డి. వి. జి. ప్రభాకరరావు వందనసమర్పణ చేశారు.

విశ్వదాత సమగ్ర జీవితచరిత్ర

రచించాలని గుడివాడ వ

కేరళ మోటారు యజమాన్ల ఆందోళన విరమణ

త్రివేంద్రం, ఏప్రిల్ 2 : కేరళలో బస్సు, లారీల యజమానులు తమ వాహనాలను ఉపసంహరించుకునే జరుపుతున్న ఆందోళన నిలిపివేశారు.

ప్రయాణికులు, సరుకుల రవాణా సమస్యలు తలెత్తకుండా సర్-చార్జీకి సరిగా రాష్ట్రంలోని 4000 బస్సులను, 12000 లారీల యజమానులు నిన్నటి నుండి రోడ్లపై నుండి ఉపసంహరించారు.

బస్సులు, లారీల యజమానుల సమస్యలను పరిష్కరించేందుకు కేరళ రవాణా మంత్రి శ్రీ ఎం. ఎన్. గోవిందన్ నాయర్ హామీ ఇచ్చారు. బస్సు లారీల యజమానులపై విధించబడిన సర్-చార్జీ బకాయిలు గురించి వచ్చేనెల ఏప్రిల్ 18న జరిగే సమావేశానికి అందరిని ఆహ్వానించగలనని ఆయన అన్నారు.

మద్రాసు, ఏప్రిల్ 2 : భారత ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ఆరోగ్య పరిస్థితి నిన్నరాత్రి 1.30 గంటలకు కాస్త మెరుగు పడినట్లు స్టాన్లీ ఆస్పత్రివర్గాలవారు తెల్పారు.



ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గతనెల 29న బేగంపేట విమానాశ్రయంలో అరవిందుని పవిత్రావశేషాలను స్వీకరించినప్పటి దృశ్యం

త్వరలో రాయలసీమలో కొన్ని బస్సు రూట్లు జాతీయం

ఒంగోలు సభలో శ్రీ కమాలుద్దీన్ వెల్లడి: కొత్త డివిజన్ కు మంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి ప్రారంభోత్సవం

ఒంగోలు, ఏప్రిలు 2: హైదరాబాద్ నగరంలో రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు తగినన్ని సదుపాయాలు కలుగ చేయలేకపోతున్నదని, కోటి రూపాయల వ్యయంతో ఈ కార్యక్రమాలు చేబూనడం జరుగుతుందని రవాణాశాఖ మంత్రి శ్రీ కె. ప్రభాకర రెడ్డి యిక్కడ పేర్కొన్నారు.

రోడ్డు రవాణా సంస్థ వారి ఒంగోలు డివిజన్ కు ఆయన నిన్న ప్రారంభోత్సవం గావించారు. జిల్లా సభకు రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ కమాలుద్దీన్ అహ్మద్ అధ్యక్షత వహించారు.

మన రాష్ట్రంలో బస్సు రూట్లను జాతీయం చేసిన తరువాత కొంత మంది ప్రయివేటు యజమానులు కొన్ని ఆటంకాలు కల్పించారని మంత్రి అన్నారు. జాతీయం చేసిన బస్సులను మన రాష్ట్రంలో ప్రజల ప్రయోజనార్థం సాఫీగా నడిపించడానికి ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ప్రయివేటు యజమానులకు శ్రీ ప్రభాకరరెడ్డి విజ్ఞప్తి చేశారు. సేవాభావంతో పనిచేస్తున్న 25 వేల మంది ఆర్. టి. సి. పని వారిని ఆయన అభినందించారు.

రాష్ట్రం అంతటా బస్సులను జాతీయం చేయాలన్నది కాంగ్రెస్ ముఖ్యోద్దేశమని మిగిలి ఉన్న రూట్లను జాతీయం చేయడానికి రు. 250—300 లక్షలు కావలసి ఉందని, రాయ సీమలో త్వరలోనే కొన్ని రూట్లను జాతీయం చేస్తారని రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ కమాలుద్దీన్ అహ్మద్ చెప్పారు.

జనరల్ మేనేజర్ శ్రీ కె. వి. సూర్యనారాయణ ఆహూతులకు స్వాగతం చెప్పారు.

సాలుకు రు. 130 లక్షల పట్టిని రోడ్డు రవాణా సంస్థ ప్రభుత్వానికి చెల్లిస్తున్నదని అయినా కూడా కొద్ది లాభాన్ని సమకూర్చుకుంటున్నదని, ప్రయాణికులకు సకల సౌకర్యాలు సమకూర్చడమే ధ్యేయమని శ్రీ సూర్యనారాయణ అన్నారు.

కొత్త డివిజన్ కు తమ సహాయం అవసరమైతే చేయగలమని జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య చెప్పారు.

గుంటూరు డివిజన్ డివిజనల్ కంట్రోలర్ శ్రీ టి. వి. సుబ్బారావుకు ఒంగోలు డివిజను బాధ్యతను అప్పగించారు.

సంస్థ ఆపరేషన్ డైరెక్టర్ శ్రీ ఎం. వి. పి. అనంత వందన సమర్పణ చేశారు.

డిపో మేనేజరు శ్రీ పి. ప్రభాకరరావు ఏర్పాటులు గావించారు. (స్వ. వి.)

—— o:o ——

వేసవి సెలవుల్లో తాత్కాలిక ఉపాధ్యాయుల కొనసాగింపు

త్వరలో ఉత్తర్వులు: భాటం హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 2 : పాఠశాలల్లో పనిచేసే తాత్కాలిక క్వాలిఫైడ్, అన్ క్వాలిఫైడ్ ఉపాధ్యాయులను, సెలెక్టెడ్, అన్ సెలెక్టెడ్ ఉపాధ్యాయులను వేసవి సెలవులలో ఉద్యోగంలో కొనసాగిస్తూ ప్రభుత్వం త్వరలో ఉత్తర్వులు జారీ చేయగలదని పాఠశాల విద్యామంత్రి శ్రీ భాటం శ్రీరామమూర్తి ఉపాధ్యాయ ప్రతినిధులకు హామీ యిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శులు శ్రీ పి. శ్రీరామమూర్తి, శ్రీ పి. కృష్ణమూర్తి మార్చి నెల 30వ తేదీన మంత్రి శ్రీ భాటంను కలుసుకుని వేసవి సెలవులలో ఉపాధ్యాయులను కొనసాగించాలనీ, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, తదితర సిబ్బంది వేతనాలు సవరించాలనీ, కోరుతూ ఒక వినతి పత్రం సమర్పించారు. 15000 ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది సంతకాలు చేసి ఒక మహజరును కూడా మంత్రికి సమర్పించారు.

ఇంకా సవరించవలసిన స్కేళ్లు విషయములో తాము త్వరలో చర్చలు తీసుకొంటామని, ఈ మహజరును గురించి సానుభూతితో పరిశీలించగలమని మంత్రి వీరికి హామీ యిచ్చారు.

—— o:o ——

అరవిందుని పవిత్ర అవశేషాలు

హైదరాబాద్ లో ముఖ్యమంత్రి చేసే నివాళి

హైదరాబాద్, ఏప్రిల్ 2 : శ్రీ అరవిందఘోష్ పవిత్ర అవశేషాలను మార్చి 28న ఇక్కడకు గొనివచ్చారు. మహబూబ్ నగర్ తాలూకా గడ్డిపల్లి, అరవిందపురంలో నిర్మించిన ఆలయంలో స్థాపించడానికి వాటిని తీసుకునివచ్చారు. మదరాసునుండి విమానంలో తీసుకువచ్చిన ఆ పవిత్ర అవశేషాలను ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు స్వీకరించారు. వాటిని స్వీకరించడం మహద్భాగ్యంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శ్రీ అరవింద భాషాప్రయుక్త రాష్ట్రాలు కావాలన్నారని ఆ విధంగా ఆయనకు ఆంధ్రప్రదేశ్ తో సంబంధం కలదని అరవింద కార్యాచరణ వ్యవస్థ (ప్రధాన కార్యదర్శి శ్రీ ఉదార్ పింటో చెప్పారు. అరవిందో అంతర్జాతీయ కేంద్రం రిజిస్ట్రారు శ్రీ కిరట్ జోషి శ్రీ అరవింద ప్రతిభను వివరించారు.

పవిత్ర అవశేషాలను విశ్వవిద్యాలయ ఆవరణకు వూరేగింపుగా తీసుకువెళ్లారు. మానవత అధ్యయన సంస్థ వద్ద ప్రజలు దర్శించడానికి వాటిని అక్కడ ఉంచారు. అరవిందుడు— భారతదేశ పునర్నిర్మాణం అన్న జాతీయ సదస్సు మూసభలో ముఖ్యమంత్రి ప్రధాన అతిథిగా ఉంటారు.

—— o:o ——

పెనుమూడి రేవువద్ద ధాన్యం అక్రమ రవాణా

నిఘా బృందం దాడి : 95 బస్తాల అటకాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : కృష్ణాజిల్లా నాగాయలంక మండి గుంటూరు జిల్లా పెనుమూడికి పడవ ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్న ధాన్యాన్ని పెనుమూడి రేవు సమీపంలో విజయవాడ నిఘాబృందం వారు నిన్న వేకువజామున అటకాయించారు.

ఈ సందర్భంలో యిద్దరిని అరెస్టు చేశారని, రేవర్లో పోలీసు సిబ్బందిలో ఇద్దరిని సస్పెండ్ చేశారని నిఘా బృందం పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. గురునాథరావు చెప్పారు.

ధవళేశ్వరం వద్ద జరిగిన మరొక దాడిలో నలుగురు వ్యాపారులను అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్ అపర ధాన్యాల వ్యాపారుల లైసెన్సు ఉత్తర్వు ఉల్లంఘన కింద 225 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనపరచుకున్నారు. వారిలో ఇద్దరు లైసెన్సు లేకుండా వ్యాపారం చేస్తున్నవారు. మరి యిద్దరు తప్పుడు లెక్కలు వ్రాస్తున్నవారు.

—— o:o ——

ఈ నెలాఖరుకు ప్రధాని కేరళ పర్యటన

కోజికోడ్, ఏప్రిల్ 2: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెలాఖరులో కేరళలో పర్యటిస్తారు.

తాత్కాలిక కార్యక్రమం ప్రకారం శ్రీమతి గాంధి ఏప్రిల్ 29 న కొచిన్ లో రాష్ట్ర కాంగ్రెస్ మహాసభలో ప్రసంగిస్తారని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కె. కె. విశ్వనాథన్ నేడిక్కడ విలేకరులకు చెప్పారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు : ఏప్రిల్ 3 సోమవారం—మధ్యాహ్నం గం 11.4 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. 4 మంగళవారం—మధ్యాహ్నం గం 1.24 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాలకు : ఏప్రిల్ 3 సోమవారం మధ్యాహ్నం గం 11 7 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. మానసయోగం మంచిది. 4 మంగళవారం—మధ్యాహ్నం గం 1.24 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం సామాన్యం. ముద్గరయోగం మంచిదికాదు.

వర్జ్యమును, దుర్ముహూర్తమును, గమనించవలెను.

జన్మదినఫలం : ఏప్రిల్ 3—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో అప్పుడప్పుడు శ్రమ కలిగినా, దానికి తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందక పోవడం వలన యిబ్బంది కలుగుతుంది. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం వుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విద్యార్థులు శ్రమ మీద కృతార్థులు కాగలరు.

3-4-72 సోమవారం

ఈ సం. 1894 వైశాఖమాసం 14

మేషం

అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. సాహసములో కూడిన వ్యవహారాల్లో జాగ్రత్త చేసికోవడం తగదు. ఆరోగ్యం బాగుండదు. భరణి నక్షత్ర జాతకులు మిగిలిన వారి కంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. సాటివారితో గౌరవం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. కృత్తిక నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మిథునం

వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. రాజకీయ వ్యవహారాలు చికాకులు యేర్పడతాయి. ఆర్ద్ర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

వ్యాపారంలో నూతన పథకాలు అభిస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. నూతన విషయాలను కల్పుకొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. పునర్వసు మీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

సింహం

కొన్ని వ్యవహారాలో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. బంధు మిత్రులను కల్పుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు. పుబ్బా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. ఉత్తరా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

తుల

వృత్తిలో ప్రయోజనం లభించగలదు. నూతన విషయాలను తెల్పుకొంటారు. కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. విశాఖ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృశ్చికం

ఈ దినం మీ కార్యక్రమాలో అనుకూలమైన మార్పులు ఎస్తాయి ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు విలాసమస్తులు కొంటారు. ఆరోగ్యం బాగుంటుంది అనూరాధా నక్షత్ర జాతకుల మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం

ధనుస్సు

సహాయం చేస్తామన్నవారి సమయానికి దక్కుకోవచ్చును. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. అధిక వ్యయం జరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు పూర్వాషాఢ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం

మకరం

వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. నమ్మదగినవారికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. శ్రవణ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

మీరు ముందుగా ఉపయోగించగల సరియైన యేర్పడతాయి. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మీనం

ఇదివరకు మీరు ఆందోళన కలిగించిన వ్యవహారాలో అనుకూలత లభిస్తుంది. అర్థిక వ్యవహారాల బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

—మహేష్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరు, ఎస్. హెచ్. సర్కిలు, నెల్లూరు.

టెండరు నోటీసు

ఈక్రింద తెలుపబడిన పనులకు సీలు చేసిన టెండర్లు 1వ క్లాసు మరియు 2వ క్లాసు రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల వద్దనుండి పేరుపొందినవారల వద్దనుండియు మరియు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే అనుమతి పొందిన వారివద్ద నుండియు ఎస్. హెచ్. సర్కిలు, నెల్లూరు, సూపరింటెండింగు ఇంజనీరు వారిచే 16—5—1972 తేదీ మధ్యాహ్నం గం. 3—00 కు తీసుకొనబడును. మరియు అదేరోజు మధ్యాహ్నము 3—30 గం. లకు టెండర్లు తెరువ బడును.

క్రమ సంఖ్య	పని పేరు	మొత్తము సొమ్ము	టెండరు ఫారము వెల	సెక్యూరిటీ డిపాజిట్	కాంట్రాక్టు రిజిస్ట్రేషన్ ఫీజు	పనిని పూర్తి చేయు కాలము
1	2	3	4	5	6	7
1.	మద్రాసు—కలకత్తా రోడ్డు కి. మీ. 127.370 నుండి 129.625 (పై 79/4 నుండి 81/0 వరకు) వెడల్పు చేయుట మరియు బలపరచుట (జా. ర. నెం. 5.)	రూ. 14,100	సూపరింటెండింగ్ ఇంజనీరు ఎస్. హెచ్. డివిజను గూడూరు	రూ. 51.50	18 నెలలు	2వ క్లాసు
2.	మద్రాసు—కలకత్తా రోడ్డు కి. మీ. 180.30 (పై 112/2) వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి అప్రోచ్ కు గాను (జా. ర. నెం. 5)	రూ. 22000	—డిటో—	రూ. 51.50	18 నెలలు	—డిటో—

పెండరు ఫారముల కొరకు దరఖాస్తు సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. (ఆర్ & బి) ఎస్. హెచ్. సర్కిల్, నెల్లూరు వారికి పెండరు ఫారము ఖరీదు "III అదర్ రెమి టెన్సు" ఎక్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) ఎస్. హెచ్. డివిజను, గూడూరు వారి పేరిట చెల్లించిన చలానాతో మరియు కాంట్రాక్టరుగా రిజిస్ట్రేషన్ పత్రము ధృవపరచు పత్రములు జత పరచి 29—4—72 మధ్యాహ్నం 5—00 గం. లోపున సమర్పించబడును.

పెండరు ఫారములు 3—5—1972 నుండి 12—5—1972 వరకు పై సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో అమ్మబడును. పెండరు ఫారములు ఖరీదు కట్టి పంపుటలోను వారిని అమ్మబడును.

పెండరు ఫారములు 3—5—1972 నుండి 12—5—1972 వరకు పై సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో అమ్మబడును. పెండరు ఫారము ఖరీదు కట్టి పంపుటలోను వారిని అమ్మబడును.

పెండరు ఫారములు కొరకు దరఖాస్తు సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. (ఆర్ & బి) ఎస్. హెచ్. సర్కిల్, నెల్లూరు వారికి పెండరు ఫారము ఖరీదు "III అదర్ రెమి టెన్సు" ఎక్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) ఎస్. హెచ్. డివిజను, గూడూరు వారి పేరిట చెల్లించిన చలానాతో మరియు కాంట్రాక్టరుగా రిజిస్ట్రేషన్ పత్రము ధృవపరచు పత్రములతో కూడ 29—4—72 మధ్యాహ్నం 5—00 గం. లోపున సమర్పించబడును.

వి. రామారావు,
సూపరింటెండింగు ఇంజనీరు, ఆర్ & బి.
ఎస్. హెచ్. సర్కిలు, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ, (రహదారులు, భవనములు)

టెండరు నోటీసు నెం. 46/71-72

సీలుచేసిన టెండర్లు "ఆన్ మన్" కంట్రాక్టు పద్ధతిపై గుంటూరు రహదారులు, భవనముల శాఖ, జాతీయ రహదారి సర్కిలు, సూపరింటెండింగు ఇంజనీరు వారిచే యీ క్రింద సూచించిన పనులకు, పాటి కెదురుగ నూతనించిన ప్రకారము రిజిష్టరు అయిన కంట్రాక్టర్ల నుండి తేది 2—5—72 మధ్యాహ్నము 3 గంటలకు గుంటూరులోని వారి ఆఫీసు వద్ద తీసికొనబడును.

టెండరు షెడ్యూలు కోరువారు, తాము సీలిన పనులకు సరియగు తరగతిలో కంట్రాక్టరుగ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ప్రజాపనుల శాఖలో రిజిష్టరు అయినట్లు దాఖలా చూపవలెను. కంపెనీ కంట్రాక్టర్ల పారిశ్రామిక మరియు యీ దిగువ పనులలో అనుభవమును స్వపరిశ్రమలు సూపరింటెండింగు ఇంజనీరు వారికి సంతృప్తికరమైన దాఖలా చూపవలెను.

క్రమ సంఖ్య	పని పేరు	పనిని పూర్తి చేయు కాలము	టెండరు ఫారము వెల	సెక్యూరిటీ డిపాజిట్	కాంట్రాక్టు రిజిస్ట్రేషన్ ఫీజు	పనిని పూర్తి చేయు కాలము
1	2	3	4	5	6	7
1.	విజయవాడ [illegible] జాతీయ రహదారి కి. మీ. 11.461 నుండి 24.370 వరకు గల రోడ్డు వెడల్పు పనులకు బలపరచుటకు కాంట్రాక్టు :— కిలోమీటర్లు కి. మీ. 19.968 కు 21.625 మధ్య 200.00 మీటరుకు తారుపోసి పనులు చేయుట.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

టెండరు షెడ్యూలు కోరు వారు [illegible] 26—4—72 తేదీ [illegible] 5 [illegible] సూపరింటెండింగు ఇంజనీరు, జాతీయ రహదారి సర్కిలు (రహదారులు, భవనములు) గుంటూరు—4, వారికి తెలియజేయగలరు. టెండరు షెడ్యూలు ఖరీదు చెల్లించి [illegible] సూచించిన విధముగ, ఆయా పనులకు సంబంధించిన మూడవ కాలమందలి [illegible] ఎక్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారి, భవనములు) జాతీయ రహదారి సర్కిల్ పేరిటను వారి తాలూకు "III Other Remittances" పద్దు [illegible] చలానా మాత్రము జతపరచవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు [illegible] వారికు యివ్వబడును.

టెండరు షెడ్యూలు పై సూచించిన [illegible] టెండరు [illegible] తేది 14—4—72 నుండి 26—4—72 వరకు [illegible] పనిదినాలలో పంపబడును. [illegible] ద్వారా టెండరులు పంపరాదు.

వి. యజ్ఞనారాయణ,
సూపరింటెండింగు ఇంజనీరు,
రహదారులు, భవనములు, గుంటూరు.

శ్రీ కె. వి. ఎల్. నరసింహంకు వీడ్కోలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన శ్రీ కె. వి. ఎల్. నరసింహంగారికి వీడ్కోలు ఇవ్వడానికి, నూతన ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయిన శ్రీ గోపాలరావుఎక్బోటేను అభినందించడానికి మొన్న సాయంత్రం ఇక్కడ బాంబిలీహాలులో సభ ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. సి. వెంకటపతిరాజు అధ్యక్షతవహించారు. రాష్ట్ర మధ్యంతరమే నీటిపారుదల, న్యాయ శాఖల మంత్రి శ్రీ పి. జనిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

శ్రీ వెంకటపతిరాజు అధ్యక్షోపన్యాసం చేస్తూ, న్యాయమూర్తిగా పది సంవత్సరాల శ్రీ నరసింహం చేసిన సేవలను స్తుతించారు. ప్రధాన న్యాయమూర్తిగా పదవీ స్వీకారం చేస్తున్న శ్రీ గోపాలరావుఎక్బోటే గుణగణాలను శ్రీ రాజు ప్రశంసించారు.

ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన శ్రీ కె. వి. ఎల్. నరసింహం సత్కారానికి కృతజ్ఞత తెల్పుతూ, న్యాయవాదులు, న్యాయాధీశులు న్యాయ నిర్వహణ యంత్రాంగంలో భాగస్వాములని అన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గమనీయమైన అభివృద్ధిని సాధించిందని, ఇందుకు అందరి మధ్య సమన్వయ సహకార దోరణి కారణమని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తులు, న్యాయవాదుల మధ్య సహకారం సదభిప్రాయం, పరస్పర గౌరవం, హైకోర్టు కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింప జేయడానికి దోహదం చేశాయని శ్రీ నరసింహం వక్కాణించారు.

ప్రధాన న్యాయమూర్తిగా పదవీ స్వీకారం చేసిన శ్రీ గోపాలరావుఎక్బోటే తమకు జరిగిన సత్కారానికి కృతజ్ఞత వ్యక్తపరిచారు. రాష్ట్ర న్యాయస్థానాలు నిలబెట్టిన సత్పాంప్రదాయాలను కాపాడగలమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు న్యాయ స్థానాలపై పెట్టుకున్న ఆశలను, విశ్వాసాన్ని పరిరక్షించగలమని న్యాయమూర్తిఎక్బోటే చెప్పారు.

న్యాయవాదుల సంఘం కార్యదర్శి శ్రీ ఎం. శ్రీరాములు నివేదిక సమర్పించారు.

న్యాయవాదుల సంఘం నిర్వహించిన వార్షిక క్రీడోత్సవాలలో గెలుపొందినవారికి న్యాయశాఖ మంత్రి శ్రీ బసిరెడ్డి బహుమతి ప్రదానం చేశారు.

కేంద్ర న్యాయ శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. గౌ రాజ్యాంగ సవరణ అను అంశంపై ప్రసంగించారు.

—— :o: ——

ఒరిస్సాలో ఉపాధ్యాయుల ఆందోళన విరమణ

భువనేశ్వర్, ఏప్రిల్2 : ఒరిస్సా ప్రభుత్వంలో అఖిల ఒరిస్సా ఉపాధ్యాయ సమాఖ్యకు సంతృప్తికరమైన ఒప్పందం కుదిరిన దృష్ట్యా 16 రోజులపాటు జరిగిన పని నిలుపుదల ఉద్యమాన్ని ప్రభుత్వేతర కళాశాలలు, పాఠశాలల ఉపాధ్యాయులు నిన్న విరమించారు. సమాఖ్య కార్యదర్శి శ్రీ అజిత కుమార్ జరాల్ ఈ విషయాన్ని ప్రకటించారు.

ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాల అధ్యాపకుల సమస్యల పరిష్కారం

ప్రతినిధి వర్గానికి ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 2 : రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల అధ్యాపకుల సంఘాల ప్రతినిధులు నిన్న సాయంకాలం, ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావును కలుసుకుని, తమ ప్రధానమైన ఇబ్బందులను పరిష్కరించవలసిందిగా అభ్యర్థించారు.

వారికి సర్వీసు భద్రత, వారికి సక్రమంగా జీతాల చెల్లింపు, ప్రభుత్వ కళాశాలలలోని డిపార్టుమెంట్ హెడ్‌లకు (ఆయా విషయాల ప్రధాన అధ్యాపకులు) సీనియర్ జీతాలస్కేళ్లు పట్టభద్రులైన ఫిజికల్ డైరెక్టర్‌లకు కళాశాల ఉపాధ్యాయులకు ఇంటి అద్దె అలవెన్సు చెల్లింపు ప్రభుత్వ కళాశాలలోని తాత్కాలిక అధ్యాపకుల భవిష్యత్తు, తెలంగాణా ప్రాంతంలోని, ఎయిడెడ్ కళాశాలలకు సంబంధించి ప్రావిడెంట్ ఫండ్ సమస్య రాష్ట్రంలో ప్రయివేట్ ఎయిడెడ్ కళాశాలలోని లైబ్రేరియన్‌లకు యు. జి. సి. స్కేళ్లు, ఎం. ఇడి, పి. హెచ్. డి డిగ్రీలు ఉన్నవారికి, ప్రోత్సాహకరమైన ఏర్పాట్లు ముమ్మరం సమస్యలను యీ ప్రతినిధులు ముఖ్యమంత్రికి విన్నవించారు.

ముఖ్యమంత్రి వారి విజ్ఞప్తిని శ్రద్ధగా ఆలకించి, సమస్యలు సానుభూతితో పరిశీలిస్తానని, ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు ముగిసి తీరిక చిక్కాక, విపరంగా యీ సమస్యలను పరిష్కరించే ప్రయత్నాలు చేస్తామని హామీ పలికారు. ఈ విజ్ఞప్తి సందర్భంగా విద్యా విషయాల సలహాదారు శ్రీ ఎస్. వి. రాజగోపాల్, ప్రభుత్వ అర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సీతారామయ్య హాజరైనారు.

కళాశాల అధ్యాపకుల సమస్యల గురించి ప్రతినిధి వర్గం వెలువరిచిన శ్రీ రాఘవాచారి, (ఎం. ఎల్. సి.) ముఖ్యమంత్రికి అధ్యాపకుల సమస్యల పరిష్కారం అవశ్యకతను గురించి తెలియచేశారు.

ఇటీవల డి. ఎ. పెంపుదల, కళాశాల అధ్యాపకులనూ జక్తిస్తుందని అంతకు ముందు ఆర్థిక మంత్రి శ్రీ ఎ. భగవంతరావును కలుసుకొన్న ప్రతినిధి వర్గానికి తెలియ చేయబడింది. అందుకు తగిన వివరణ కూడా జారీ చేయబడునని హామీ ఇవ్వబడింది.

ప్రతినిధి వర్గంలో, శ్రీయుతులు కె. జయశంకర్, ఎన్. టి. వేదాచలం, ఎన్. శ్రీధర స్వామి, ఎ. సత్యనారాయణ, కె. సంపత్ సరసింహాచార్, ఎస్. ఆర్. కృష్ణారెడ్డి, ఆనంద రావు తోట ఉన్నారు.

—— :o: ——

రాజమండ్రిలో ఫుట్‌బాల్ పోటీలు

రాజమండ్రి, ఏప్రిల్ 2 : అనపర్తి పట్టణ రైలు ప్రమాదంలో మరణించిన శ్రీ జాన్సన్ స్మారక చిహ్నంగా మే నెలలో రాజమండ్రిలో ఆంధ్ర ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నవి. ఈ పోటీలను గురించి శ్రీ ఇ. జమాయ్యాయిల్, కార్యదర్శి ఆంధ్ర ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు, అల్కాట్‌లోట, రాజమండ్రి వ్రాసి తెలుపవచ్చు.

శాసన సభకు ఎన్నికైన సమితి అధ్యక్షులు

పదవికి రాజీనామా చేయనక్కర లేదని మంత్రి స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : పంచాయితీ సమితి అధ్యక్ష పదవిలో వుండి శాసన సభకు ఎన్నికైన వారు పంచాయితీ సమితి అధ్యక్ష పదవికి రాజీనామా చేయనవసరం లేదని శాసన సభలో నిన్న పంచాయితీ రాజ్యశాఖ మంత్రి శ్రీ టి. పాయగ్రీవాచారి పునరుద్ఘాటించారు. ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రస్తావించిన అంశానికి సమాధానంగా ఆయన పై విధంగా చెప్పారు.

పంచాయితీ సమితి అధ్యక్షులుగా వున్నవారు శాసన సభకు ఎన్నికైతే సమితి పదవికి రాజీనామా చేయటం యింత వరకు అలవాటుగా వుండేది. అయితే ప్రభుత్వం యిటీవల జారీ చేసిన ఒక ఉత్తర్వు ప్రకారం యీ విధంగా రాజీనామా చేయవలసిన అవసరం లేదు.

మొదట జారీ చేసిన ఉత్తర్వు లోపభూయిష్టంగా వున్నందున ప్రభుత్వం యీ సంవత్సరం మార్చి 25న మరొక ఉత్తర్వు జారీ చేసిందనీ, యిలా జారీ చేయటంలో ఎవరికీ లాభం చేకూరటం ప్రభుత్వ ఉద్దేశం కాదని మంత్రి అన్నారు. శాసన సభ వచ్చే సమావేశాలలో చట్టాన్ని సవరించడం జరుగుతుందని కూడా ఆయన అన్నారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ ఒకే వ్యక్తి రెండు పదవులలో ఉండరాదుఅనటం సరియైన నదేకావచ్చునని, దతో చట్టంలో యీ సంగతి స్పష్టీకరించబడలేదనీ, ఏ

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

ఫారం ఎస్ టి యు ఎం. స్కీం నెం. 132 ఆఫ్ 1972

[1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315 వ నిబంధన]

తేది 20—2—1970 లో గల నోటిఫికేషన్ జి.ఒ. ఎం. ఎస్ నెం. 243 హోం(ట్రాన్స్‌పోర్టు IV)లో ప్రభుత్వము ఆమోదముపొందినట్టివి, 20—2—1970 తేదితో గల ఆంధ్రప్రదేశ్ గజెట్‌లో ప్రకటించబడినట్టి, ఈ క్రింది 2వ జాబితాలో తెలియపర్చిన రూట్లతో చేరిన ప్రాంతమునకు సంబంధించిన రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసుల వివరములను సవరణలు అవసరమని రాష్ట్ర రవాణా సంస్థ భావిస్తున్నది.

పై తెలిపిన గుర్తింపబడిన పథకమునకు సవరణలతోకూడిన మరియొక పథకమును రాష్ట్ర రవాణాసంస్థ రూపొందించినది. పథకము ఆమోదించిన పథకము మరియు సవరణలతో కూడిన పథకమును 1939 మోటారు వాహనముల చట్టంలోని 68.ఇ. సెక్షన్ ప్రకారము ప్రజల యొక్క నిమిత్తము ఈ క్రింది ప్రకటించబడుతున్నది.

	ఆమోదించిన పథకము	సవరించిన పథకము
1.	మార్గం (బయలుదేరు స్థలం గమ్యస్థానము, మార్గంలోగల ముఖ్య స్టేషన్లు, రూటు దూరం)	హైదరాబాద్ నుండి బెంగుళూరు వయా. షాద్‌నగర్, జడ్‌చర్ల, మనవర్తి, కర్నూలు, గుత్తి, అనంతపూరు, పెనుగొండ, హిందుపూరు, దద్దబలాపూర్, యెలహంక (560 కి. మీ.)	(1) హైదరాబాద్ నుండి బెంగుళూరు,(వయా)షాద్‌నగర్, జడ్‌చర్ల, మనవర్తి, కర్నూలు, గుత్తి, అనంతపూరు, పెనుగొండ, హిందూపూర్, దద్దబలాపూర్, యెలహంక. (2) హైదరాబాద్ బెంగుళూరు(వయా) షాద్‌నగర్ జడ్‌చర్ల, మహబూబ్‌నగర్, కర్నూలు, గుత్తి, అనంతపూరు, పెనుగొండ, హిందూపూర్, యెలహంక.
2.	ప్రాంతం: (రూట్ల పేర్లు, బయలుదేరు స్థలములు, గమ్యస్థానములు, మార్గంలోగల స్టేషన్లు, రూటు దూరం.)	.....	
3.	టవున్ సర్వీసు లేక మఫిషియల్ సర్వీసు ?	మఫిషియల్ సర్వీసులు (స్టేజి కారేజ్.)	మఫిషియల్ సర్వీసులు (స్టేజి క్యారేజ్.)
4.	ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక మరియొక విధంగా తొలగించి రాష్ట్ర రవాణాసంస్థ నిర్వహించిన బస్సుల సంఖ్య.	ఈ క్రింది పేర్కొన్న వాటిని మినహా యితరవ్యక్తులను పూర్తిగా తొలగించి ఈ క్రింది సంఖ్యలో బస్సులు నడుపవలసి యున్నది.	
		1 కృష్ణాబాగ్ మీదుగా బహదూర్‌పూర్, తర్నుపాడు రూటులోనూ. కృష్ణాబాగ్‌మీదుగా బహదూర్‌పూర్ నుండి చంగల్ రూటులోనూ, కృష్ణాబాగ్ మీదుగా స్టేట్ బాంక్ నుండి శారదానగర్ రూటు లోనూ గగన్ మహల్, షంషాబాద్ మధ్య ప్రయాణించు రూటు లోని పార్శ్వములకు ప్రస్తుత స్టేజి కారేజి సర్వీసులు కలిగి యున్నవారు.	అనుబంధములో చూపిన విధంగా
		2 మామిళ్ళపాడు జంక్షన్ నుండి కర్నూలు మరియు కర్నూలు నుండి బెంగుళూరు మధ్య — పార్శ్వములలో స్టేజి క్యారేజి సర్వీసులు కలిగియున్నవారు. గరిష్ట సంఖ్య ..... 8 కనిష్ట సంఖ్య ..... 2 సమూనా పెలూను కెపాసిటీ 31 నుండి49సీట్లు	అనుబంధములో చూపబడినది.
5.	ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక మరియొక విధంగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ నడుపవలసిన గరిష్ట, కనిష్ట బస్సుల సంఖ్య.	ఈ క్రింది పేర్కొన్న వారిని మినహా యితర వ్యక్తులను పూర్తిగా తొలగించి ఈ క్రింద తెలిపిన సంఖ్యలో ట్రిప్పులు నడుపవలసి యున్నది. (1) కృష్ణాబాగ్ మీదుగా బహదూర్ పురా నుండి తర్నుపాడు రూటులోను, కృష్ణాబాగ్‌మీదుగా బహదూర్ పురా, చంగల్ రూటులోనూ స్టేట్ బాంక్ నుండి శారదా నగర్ రూటులోను, మరియు ప్రయాణించు రూటులో గగన్‌మహల్ నుండి షంషాబాద్ రూటులో కొన్ని పార్శ్వములో స్టేజి క్యారేజి సర్వీసులు కలిగి యున్న వారిని (2) ప్రయాణించు రూటులో మామిళ్ళపాడు జంక్షన్‌నుండి కర్నూలు వరకు, కర్నూలు నుండి బెంగుళూరు వరకు కొన్ని పార్శ్వములో స్టేజి క్యారేజి సర్వీసులు కలిగి యున్నవారు గరిష్ట సంఖ్య .....ఒక్కొక్కమార్గంలో4 ట్రిప్పులు కనిష్ట సంఖ్య.....ఒక్కొక్కమార్గంలో 1 ట్రిప్పు	అనుబంధములో చూపబడిన విధంగా
6.	సర్వీసులమెయింటెనెన్సుకు ప్రత్యేక సందర్భము లో ఉపయోగించుటకు రిజర్వులో వుంచవలసిన బస్సుల సంఖ్య		
7.	బస్సులు నిలుపుటకు మెయింటెనెన్సుకు, రిపేర్లకు, చేయదగిన ఏర్పాట్లు	ఒకటి ప్రస్తుతం హైదరాబాదు కర్నూలు, అనంతపూరుల లో గల డిపోలలో బస్సులు నిలుపుటకు, మెయింటెనెన్సుకు రిపేర్లకు ఏర్పాట్లు కలవు. ముఖ్యకూడలి ప్రాంతములలో బస్ స్టేషనులు,వేసైడ్ షెల్టర్లు నిర్మించబడును. వేవి కాలములో ముఖ్య స్థలములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.	ఒకటి ప్రస్తుతం హైదరాబాదు, కర్నూలు, అనంతపూరు లలో గల డిపోలలో బస్సులను నిలుపుటకుమెయింటెనెన్సుకు రిపేర్లకు ఏర్పాట్లు కలవు ముఖ్యకూడలి ప్రాంతములలో బస్ స్టేషనులు వేసైడ్ షెల్టర్లు నిర్మించబడును. వేవి కాలము, లో ముఖ్య స్థలములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.
8.	ప్రయాణీకులకు చేయదగిన సౌకర్యములు.	ముఖ్యకూడలి స్థలములలో బస్సు స్టేషనులు నిర్మించు ప్రదేశములలో టైమ్ టేబుల్స్ బోర్డులు ఉంచబడును. ప్రయాణీకులు వారి స్వంత లగేజితోపాటు, వార్తా పత్రికల పార్సెళ్ళు, మనుష్యులు వెంట రానటువంటి పార్సెళ్ళు తప్పా సంచులు అనుమతించెదరు. ఈ అంతర్ రాష్ట్ర సర్వీసులు ప్రత్యేకంగా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్‌చే నిర్వహించబడుటకు ఉద్దేశించ బడినవి.	ప్రయాణీకులు వారి స్వంత లగేజితోపాటు, వార్తా పత్రికల వార్సెళ్ళు, మనుష్యులు వెంటరానటువంటి పార్సెళ్ళు తప్పా సంచులు అనుమతించెదరు.
9.	బస్సుల రాక పోకలు తెలుపు టైమ్ టేబుల్స్ బస్సు స్టాండు లందు,పోర్టు లందు ప్రదర్శించే ఏర్పాట్లు.		
10.	ప్రయాణీకులతో పాటు పరుకులను కూడా అనుమతించెదరా ?		
11.	రాష్ట్ర రవాణా సంస్థ యివ్వదలచిన మరియేదేని సమాచారము.		

(సం) కె. వి. ఎస్. సూర్యనారాయణ,
హోదా : జనరల్ మేనేజర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్
(రాష్ట్ర రవాణా సంస్థ)

స్టేషన్ : ముషీరాబాద్
హైదరాబాద్
తేది: 20—3—1972.

స్కీం నెం 132 ఆఫ్ 1972 కు అనుబంధము

ఆమోదించిన పథకము						సవరించిన పథకము						
ఆమోదించినపథకం లోనివరుస నెంబరు	రూట్లుబయలుదేరు స్థలములు,గమ్యస్థానములు,మార్గంలో గలముఖ్యస్టేషనులు)	రూటు దూరం కి.మీ. లో	రాష్ట్రరవాణా సంస్థఒక్కొక్క రూటులోనిర్వహించదలచినబస్సుల సంఖ్య. కనిష్ట సంఖ్య	గరిష్ట సంఖ్య	రాష్ట్రరవాణాసంస్థ ఒక్కొక్కరూటులో నిర్వహించదలచి న ట్రిప్పులసంఖ్య కనిష్ట సంఖ్య	గరిష్ట సంఖ్య	వరుస నెంబరు	రూట్లు యలుదేరుస్థలములుగమ్యస్థానములు మార్గంలోగల ముఖ్య స్టేషన్లు.	రూటు దూరం కి.మీ. లో	రాష్ట్రరవాణా సంస్థ ఒక్కొక్క రూటులోనిర్వహించదలచినబస్సుల సంఖ్య. కనిష్ట సంఖ్య	గరిష్ట సంఖ్య	రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులోనిర్వహించదలచిన ట్రిప్పులసంఖ్య కనిష్ట సంఖ్య	గరిష్ట సంఖ్య	రిమార్కులు
జి. ఒ. ఎంఎస్. నెం. 243 హోం (ట్రాన్స్‌పోర్టు IV) డిపార్టుమెంటు, తేది 20-2-1970												
1.	హైదరాబాద్—బెంగుళూరు, వయా షాద్‌నగర్,జడ్‌చెర్ల, మనవర్తి, కర్నూలు,గుత్తి,అనంతపురం, పెనుగొండ, హిందూపూరు,దద్దబలాపూర్.	560	2	8	1	4	(1)	హైదరాబాద్ — బెంగుళూరు (వయా)షాద్‌నగర్,జడ్‌చెర్ల,కొత్తకోట, కర్నూలు, గుత్తి, అనంతపూరు, పెనుగొండ, హిందూపూరు,దద్దబలాపూర్, మరియు యెల్లహంక.	585	2	8	1	4	ఈ రూటులో స్టేజికారేజి సర్వీసులు నడుపు యితర వ్యక్తులను మరియు ఇతర రాష్ట్ర రవాణా సంస్థలను మినహా ఇతరులను పూర్తిగా తొలగించబడును.
							(2)	హైదరాబాద్— బెంగుళూరు (వయా) షాద్‌నగర్,జడ్‌చెర్ల,మహబూబ్‌నగర్, కర్నూలు, గుత్తి, అనంతపూరు, పెనుగొండ,హిందూపూర్ దద్దబలాపూరు, యెల్లహంక.	606	2	8	1	4	—డిటో—	

(సం) కె. వి. ఎస్. సూర్యనారాయణ,
హోదా : జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర రవాణా సంస్థ.)

స్టేషన్ : ముషీరాబాద్,
హైదరాబాద్,
తేది : 20—3—1972.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారంనెం.ఎస్.టి.యు.(స్కీంనెం 29ఆఫ్72)

(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనల లోని 315 వ నిబంధన)

ప్రజా శ్రేయస్సును దృష్టిలో నుంచుకుని ఈ క్రింద తెలియపర్చిన I వ షెడ్యూలు లోని ప్రాంతము మార్గములో సమర్థవంతంగా నాలినంతగా, లాభదాయకంగా, క్రమపద్ధతిన రోడ్డు ప్రయాణ సర్వీసులను ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం కలదని రాష్ట్ర రవాణా సంస్థ భావిస్తోంది.

ఈ మేరకు రాష్ట్ర రవాణా సంస్థ ఈ క్రింది II వ షెడ్యూలులోని పథకమును రూపొందించి 1939 మోటారు వాహనముల చట్టంలోని 68ఇ. సెక్షన్ క్రింద ప్రజల యొక్క నిమిత్తము ఇందు ప్రకటించుచున్నది.

షెడ్యూలు I

1. పథకమునకు ఉద్దేశించిన ప్రాంతము లేక మార్గం.	1. కర్నూలు నుండి మార్కాపూరు, 2. కర్నూలు నుండి మార్కాపూరు.

షెడ్యూలు II

1. మార్గం (బయలుదేరు స్థలం, గమ్యస్థానం, మార్గ మందలి ముఖ్య స్టేషన్లు, రూటు పొడవు.	1) కర్నూలు—మార్కాపూరు(వయా) ఆత్మకూరు, దోర్నాల్, తోకపల్లి 168 కి. మీ.) (2) కర్నూలు—మార్కాపూరు(వయా) ఆత్మకూరు, దోర్నాల్, పెద్దరావీడు 160కి.మీ.)
2. ప్రాంతం: రూట్ల పేర్లు, బయలుదేరు స్థలములు, గమ్యస్థానములు, మార్గంలో గల ముఖ్య స్టేషన్లు, రూటు పొడవు.	
3. టవున్ సర్వీసు లేక మఫిషియల్ సర్వీసు లేక రెండూనా.	మఫిషియల్ సర్వీసులు (స్టేజి కారేజి సర్వీసు)
4. ఒక్కొక్కమార్గమున యితర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక మరియొక విధంగా మినహాయించి రోడ్డు రవాణా సంస్థ నడుపవలసిన గరిష్ట కనిష్ట బస్సుల సంఖ్య.	అనుబంధములో చూపబడినది.,
(ఎ) గరిష్ట సంఖ్య (బి) కనిష్ట సంఖ్య	అనుబంధములో చూపబడినది.
(సి) సమూనా	పెలూను
డి) కెపాసిటీ	31- 51 సీటింగ్ కెపాసిటీ.
5. ఒక్కొక్క మార్గమున ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక మరియొక విధంగా మినహాయించి, రాష్ట్ర రవాణా సంస్థ నడుపవలసిన గరిష్ట కనిష్ట ట్రిప్పుల సంఖ్య	అనుబంధములో చూపబడినది.,
(ఎ) గరిష్ట సంఖ్య (బి) కనిష్ట సంఖ్య	అనుబంధములో చూపబడినది.
6. సర్వీసుల మెయింటనెన్సుకు, ప్రత్యేక సందర్భములో ఏర్పాటుకై రిజర్వులో ఉంచదగిన బస్సుల సంఖ్య	షెడ్యూలు సర్వీసుల నిర్వహణ అవసర మయ్యే బస్సుల సంఖ్యలో 12½ శాతమును ప్రత్యేకసందర్భములో నడుపుటకు రిజర్వులో ఉంచబడును.
7. బస్సులు నిలుపుటకు,మెయింటనెన్సుకు రిపేర్లకు చేయదగినఏర్పాట్లు.	ప్రస్తుతం ఉన్న డిపోలు మరియు ఏ ఏ ఎస్ ఆర్ టి సి నిర్మించే క్రొత్త డిపోలలో బస్సులు నిలుపుటకు, మెయింటెనెన్సుకు, మరమత్తులకు ఏర్పాట్లు ఉండగలవు.
8. ప్రయాణీకులకు చేయదగు సౌకర్యములు.	ముఖ్యకూడలి ప్రాంతంలో బస్ స్టేషనులు, వేసైడ్ షెల్టర్లు నిర్మించబడును. వేవి కాలములో ముఖ్య స్థలములో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.
9. బస్సుల రాకపోకలు తెలుపు టైమ్ టేబుల్స్, బస్సు స్టాండులు లందు,పోర్టు లందు ప్రదర్శించే ఏర్పాట్లు.	ముఖ్యకూడలి స్థలములలో బస్సు స్టేషనులు నిర్మించు ప్రదేశములో టైమ్ టేబుల్ బోర్డులు ఉంచబడును.
10. ప్రయాణీకులతో పాటు పరుకులను కూడా అనుమతించెదరా.	ప్రయాణీకులు వారి స్వంత లగేజితో పాటు, వార్తాపత్రికల పార్సెళ్ళు, మనుష్యులు వెంట రానటువంటి పార్సెళ్ళు తప్పా సంచులు అనుమతించెదరు.
11. రాష్ట్ర రవాణా సంస్థ యివ్వదలచిన మరి యేదేని సమాచారము.	— —

(సం.) కె. వి. ఎస్. సూర్యనారాయణ,
హోదా : జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ (ట్రాన్స్‌పోర్టు)కార్పొరేషన్
(రాష్ట్ర రవాణా సంస్థ)

స్టేషన్ : ముషీరాబాద్
హైదరాబాద్
తి 20— 3— 1972.

స్కీము నెం. 29 ఆఫ్ 1972 కు అనుబంధము

మార్గం బయలుదేరు స్థలం,గమ్యస్థానం,మార్గంలోగల ముఖ్యస్టేషన్లు.	రూటు దూరం కి.మీ.	రాష్ట్రరవాణాసంస్థ నడుపవలసిన బస్సుల సంఖ్య గరిష్ట సంఖ్య	కనిష్ట సంఖ్య	రాష్ట్రరవాణా సంస్థ నడుపవలసిన ట్రిప్పుల సంఖ్య గరిష్ట సంఖ్య	కనిష్ట సంఖ్య	రిమార్కులు
1. కర్నూలు—మార్కాపూరు (వయా) ఆత్మకూరు దోర్నల్, తోకపల్లి	168	1	3	1	4	ఈ క్రింది నిబంధనలకు లోబడి యితరులనుపూర్తిగా తొలగించి
2. కర్నూలు—మార్కాపూరు (వయా.) ఆత్మకూరు దోర్నల్, పెద్దరావీడు.	160	2	3	2	6	—డిటో—

గమనిక :—ఈ పథకము వలన ఇతర రాష్ట్ర రవాణా సంస్థలు మరియు ఈ రూటులో స్టేజి క్యారేజి సర్వీసులు యున్న వ్యక్తులను బాధించదు.

(సం) కె. వి. ఎస్. సూర్యనారాయణ,
హోదా : జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ (ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
(రాష్ట్ర రవాణా సంస్థ)

స్టేషన్ : ముషీరాబాద్,
హైదరాబాద్,
తేది:20—3—1972.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారంఎస్.టి.యు.(స్కీంనెం 23ఆఫ్1972)

(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనల లోని 315 వ నిబంధన)

ప్రజా శ్రేయస్సును దృష్టిలో నుంచుకుని ఈ క్రింద తెలియ పర్చిన షెడ్యూలు I లోగల ప్రాంతము మార్గములో సమర్థవంతంగాను, లాభదాయకంగాను, క్రమపద్ధతిన రోడ్డు ప్రయాణ సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించుట అవసరమని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయములో నున్నది.

ఈ మేరకు రాష్ట్ర రవాణా సంస్థ ఈ క్రింద II షెడ్యూలు లోని పథకమును రూపొందించి, 1939 మోటారు వాహనముల చట్టంలోని 68 సి సెక్షన్ క్రింద ప్రజల యొక్క నిమిత్తము ఇందు మూలముగా ప్రకటించుచున్నది.

షెడ్యూలు I

1. పథకమునకు సంబంధించిన ప్రాంతము లేక మార్గము.	1. అనంతపూరు—గుంతకల్, 2. అనంతపూరు—గుంతకల్, 3. అనంతపూరు—గుంతకల్, 4. అనంతపూరు—గుంతకల్, 5. అనంతపూరు—తాడిపత్రి.

షెడ్యూలు II

1. మార్గము(బయలుదేరు స్థలముగమ్యస్థానము, మార్గ మధ్యమున గలముఖ్య స్టేషన్లు, రూటు పొడవు.	అనుబంధములో చూపిన విధంగా
2. ప్రాంతము(మార్గముల పేర్లు, బయలుదేరు స్థలములు, గమ్యస్థానములు, మార్గ మధ్యమున ల ముఖ్య స్టేషన్లు రూటు పొడవు.	= =
3. టవున్ సర్వీసు లేక మఫిషియల్ సర్వీసు లేక రెండూనా.	మఫిషియల్ సర్వీసు (స్టేజి కారేజి.)
4. ఒక్కొక్కమార్గమున యితర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా మరియొక విధంగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ నిర్వహించదలచిన గరిష్ట ,కనిష్ట బస్సుల సంఖ్య.	ఈ క్రింది వివరించిన వాటిని మినహా యితరులను పూర్తిగా తొలగించి ఈ క్రింది సంఖ్యలో బస్సులు నడుప దలచియున్నది
ఎ) గరిష్ట సంఖ్య.	అనుబంధములో యివ్వబడినది.
(బి) కనిష్ట సంఖ్య.	అనుబంధములో యివ్వబడినది.,
(సి) సమూనా	పెలూను
(డి) కెపాసిటీ	31—51 సీటింగ్ కెపాసిటీ.
5. ఒక్కొక్కమార్గమున ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా మరియొక విధంగా తొలగించి రోడ్డు రవాణా సంస్థ నడుప దలచిన గరిష్ట కనిష్ట ట్రిప్పుల సంఖ్య.	ఈ క్రింద వివరించిన వాటిని మినహా యితరులను పూర్తిగా తొలగించి ఒక్కొక్క మార్గమున ఈ క్రింది సంఖ్యలో ట్రిప్పులు నడుప దలచి యున్నది.
ఎ) గరిష్ట సంఖ్య.	అనుబంధములో యివ్వబడినది.
బి) కనిష్ట సంఖ్య	అనుబంధములో యివ్వబడినది.
6. సర్వీసుల మెయింటనెన్సుకు, ప్రత్యేక సందర్భములో ఏర్పాటుకై రిజర్వులో యుంచదలచిన బస్సుల సంఖ్య.	షెడ్యూలు సర్వీసులు నడుపుటకు అవసర మైన బస్సుల సంఖ్యలో 12½ శాతమును ప్రత్యేక సందర్భములలోను నడుపుటకు రిజర్వులో యుంచబడును.
7. బస్సులు నిలిపియుంచుటకు మెయింటనెన్సుకు రిపేర్లకు చేయదగిన ఏర్పాట్లు .	ప్రస్తుతంవున్న మరియు ఏ పి ఎస్ ఆర్ టి సి నిర్మించే క్రొత్త డిపోలలో బస్సులు నిలుపుటకు, మెయింటెనెన్సుకు రిపేర్లకు ఏర్పాట్లు వుండగలవు.
8. ప్రయాణీకులకు చేయదగిన సదుపాయములు, సౌకర్యములు.	ముఖ్యమైన కూడలి ప్రాంతములలో బస్ స్టేషన్లు, వేసైడ్ షెల్టర్లు నిర్మించుట, వేసవి కాలములో త్రాగు నీటి ఏర్పాటు యుంటు వున్నది.
9. బస్సుల రాకపోకలు తెలిపే టైమ్ టేబుల్స్, మార్గంలో గల స్టాండులు పోర్టులందు ప్రదర్శించే ఏర్పాట్లు.	బస్‌స్టేషన్లు నిర్మించుట: ముఖ్య కూడలి ప్రాంతములలో టైమ్ టేబుల్ బోర్డులు ఏర్పాటు చేయబడును.
10. ప్రయాణీకులతోపాటు సరుకులను కూడా అనుమతించెదరా !	ప్రయాణీకులు, వారి స్వంత లగేజితో పాటు వార్తాపత్రికల పార్సెళ్ళు మనుష్యులు వెంటరానటువంటి పార్సెళ్ళు తప్పా సంచులు అనుమతించెదరు.
11. రాష్ట్ర రవాణా సంస్థ యివ్వదలచిన యితర సమాచారము.	— —

(సం) కె. వి. ఎస్. సూర్యనారాయణ,
హోదా : జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ (ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర రవాణా సంస్థ.)

స్టేషన్ : ముషీరాబాద్.
హైదరాబాద్,
తేది : 20—3—1972.

స్కీము నెం. 23 ఆఫ్ 1972 కు అనుబంధము

రూటు (బయలుదేరుస్థలం గమ్యస్థానం,మార్గంలో గలముఖ్యస్టేషనులు)	రూటు దూరం కి.మీ.	రాష్ట్రరవాణా సంస్థనడుపవలసిన బస్సుల సంఖ్య గరిష్ట సంఖ్య	కనిష్ట సంఖ్య	రాష్ట్ర రవాణా సంస్థ నడుపవలసిన రవుండ్‌ట్రిప్పుల సంఖ్య. గరిష్ట సంఖ్య	కనిష్ట సంఖ్య	రిమార్కులు
1. అనంతపూరు—గుంతకల్ (వయా) ఉరవకొండ, విడమనకల్లు,గాదెలపల్లు	98	1	3	1	5	ఈ క్రింద వివరించిన మితికి లోబడి ఇతర వ్యక్తులను పూర్తిగా తొలగించి.
2. అనంతపూరు—గుంతకల్ (వయా) ఉరవకొండ, పత్రికరూరు	83	1	3	2	6	—డిటో—
3. అనంతపూరు—గుంతకల్ వయా) పామిడి, పత్రికరూరు	90	1	3	1	5	—డిటో—
4. అనంతపూరు—గుంతకల్ (వయా) పామిడి, గుత్తి	82	2	5	4	10	—డిటో—
5. అనంతపూరు—తాడిపత్రి (వయా) గుత్తి—యాడికి	104	3	6	4	10	—డిటో—

గమనిక :— ఈ పథకము ఇతర రాష్ట్ర రవాణా సంస్థలను మరియు ఈ రూటులో గాని లేక ప్రకటించిన రూట్లలోగాని 8కి.మీ. మించని మఫిషియల్ సర్వీసు లేక టవున్‌సర్వీసుకు స్టేజికారేజి పర్మిట్లు కలిగి యున్న వ్యక్తులను బాధించదు.

(సం) కె. వి. ఎస్. సూర్యనారాయణ,
హోదా : జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ (ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర రవాణా సంస్థ.)

స్టేషన్ : ముషీరాబాద్,
హైదరాబాద్—20.
తేది : 20—3—1972.

బంగ్లాదేశ్‌కు 2న్నర లక్షల టన్నుల గోధుమ సప్లై: భారత్ వాగ్దానం

ఇదివరలో ఇస్తామన్న 5 లక్షల టన్నుల ధాన్యంలో అప్పుడే లక్షన్నర టన్నులు రవాణా

ఢాకా, ఏప్రిల్ 2 : బంగ్లాదేశ్ ప్రజల పట్ల గల స్నేహభావానికి చిహ్నంగా ఆదనంగా 2న్నర లక్షల టన్నుల గోధుమలు బంగ్లాదేశ్ ప్రభుత్వానికి పంపాలని భారత ప్రభుత్వం నిర్ణయించుకున్నది.

భారత ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి భారతీయరాయబారి శ్రీ సుచిమల్‌దత్ ద్వారా బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజిబుర్‌రహ్మాన్‌కు తెలియ జేశారు.

భారతదేశం నుంచి బంగ్లాదేశ్‌కు ఆహార ధాన్యాల రవాణాకు సంబంధించి సవివరమైన కార్యక్రమాన్ని గూర్చి భారత ఆహార సంస్థ అధికారులు, బంగ్లాదేశ్ అధికారులు నిన్న చర్చించారు.

భారతదేశం ఇదివరలో వాగ్దానం చేసిన ఐదు లక్షల టన్నుల ఆహార ధాన్యాలకుగాను అప్పుడే లక్షన్నర టన్నులు బంగ్లాదేశ్‌కు పంపడం జరిగింది. ఇక మిగిలిన మూడున్నర లక్షల టన్నుల ఆహార ధాన్యాల రవాణా మే15వ తేదీలోగా—అనగా నిర్ణీత గడువుకు ఒకటిన్నర మాసాలు ముందుగా—పూర్తి కాగలదని ఆహార సంస్థ అధికారులు శ్రీయుతులు ఎన్. ఎం. జాండూ, ఒ. పి. నహజన్ సహా భారతీయ అధికారులు బంగ్లాదేశ్ అధికారులకు హామీ యిచ్చారు.

తమకు కావలసింది భారీ ఎత్తున ఆహార ధాన్యాలు రవాణా కావడమేకాక, సరియైన పరిమాణంలో సరియైన చోటుకు అవి అందటమని బంగ్లాదేశ్ ప్రభుత్వం తరఫున తెలియచేయబడింది.

రవాణా సదుపాయాలకు సంబంధించి ఎదుర్కొన వలసి వస్తున్న ఇబ్బందులను గూర్చి కూడా చర్చించడం జరిగింది.

పడవలలోను, రైలు, రోడ్డు మార్గాలలోనూ ఎంత ఎంత సరుకు రవాణా చేయవలసింది సూచించే కార్యక్రమం ఏప్రిల్ 3వ తేదీన ఖరారు అవుతుంది.

ప్రస్తుతం నిత్యం దాదాపు ఏడు వేల టన్నుల ఆహార ధాన్యాలు భారతదేశం నుంచి బంగ్లాదేశ్‌కు రవాణా అవుతున్నాయి. ఇంత వరకు భారతదేశం నుంచి మొత్తం 1,30000 టన్నుల ఆహార ధాన్యాలను బంగ్లాదేశ్‌కు పంపడము జరిగింది.

ఇతర మిత్రరాజ్యాల నుంచి ఆహార ధాన్యాలు

మిత్ర రాజ్యాలనుంచి నెలకు మూడు లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సరఫరా చేసుకొనడానికి బంగాదేశ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసుకున్నది.

విదేశాల నుంచి, ప్రధానంగా భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడాల నుండి బంగ్లాదేశ్‌కు 265000 టన్నుల ఆహార ధాన్యాలు బంగ్లాదేశ్‌కు వస్తున్నవనీ, వాటికితోడు ప్రభుత్వం వద్ద 230,000 టన్నుల ఆహార ధాన్యాలు నిల్వ ఉన్నవనీ ప్రభుత్వ వర్గాల వారు తెల్పారు.

దేశప్రజలకు ఆహారం సమకూర్చడానికి బంగ్లాదేశ్‌కు నెలకు 250,000 టన్నుల ఆహార ధాన్యాలు కావలసి వస్తాయని కూడా వివరించారు.

బర్మానుంచి 50 వేల టన్నుల బియ్యం దిగుమతి చేసుకునేందుకు అయ్యే రవాణా ఖర్చులను భరించడానికి అమెరికా అంగీకరించినట్లు తెలిసింది.

యమునానదిపై వంతెన : జపాన్ పరిశీలన

బంగ్లాదేశ్ ఉత్తర ప్రాంతంలోని జిల్లాలకు రాజధాని నగరంలో రహదారి సదుపాయాలు కల్పించేందుకు యమునా నదిపై అతి ముఖ్యమైన ఒక వంతెనను నిర్మించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వము చేసిన ప్రతిపాదనను జపాన్ పరిశీలిస్తున్నదని జపాన్ ఆర్థిక, సాంకేతిక సహకార పరిశీలక బృందం నాయకుడు శ్రీ టేబా తెలిపారు.

ఈ సందర్భంలో సాధ్యాసాధ్యాల నివేదికను తయారు చేసేందుకు జపాన్ సర్వే బృందం ఒకటి ఢాకా వస్తుందని కూడా ఆయన బి. ఎస్. ఎస్. కు తెలియజేశారు.

గత నెలారంభంలో జపాన్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం ఇక్కడకు వచ్చినప్పుడు ప్రధాని షేక్ ముజిబుర్ రహ్మాన్ యమునా నదిపై వంతెన నిర్మించాలన్న ప్రతిపాదన చేశారు.

వంతెన నిర్మాణం పూర్తి అయిన తరువాత దానికి "బంగ్లాదేశ్—జపాన్‌మైత్రి వంతెన" అని పేరు పెట్టడం జరుగుతుందని బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

భారత లఘుపరిశ్రమల సంఘం సూచన

బంగ్లాదేశ్ లఘుపరిశ్రమలకు కావలసిన యంత్రాలను విడిభాగాలను వాయిదా చెల్లింపు పద్ధతిపై సరఫరా చేయడానికి భారత లఘు పరిశ్రమల సంఘాల సమాఖ్య ప్రతినిధివర్గం సూచించిందని బి. ఎస్. ఎస్. తెలిపింది.

ఈ ప్రతినిధివర్గం సభ్యులు నిన్న ఇక్కడ ఢాకా వాణిజ్య, పరిశ్రమల సంఘం సభ్యులను కలుసుకున్నప్పుడు పై సూచన చేశారు.

సమితి అధికారితో ముజిబ్ చర్చలు

ఐక్యరాజ్యసమితి కాందిశీక వ్యవహారాల హైకమిషనర్ ప్రిన్స్ సద్రుద్దీన్ ఆగా ఖాన్‌తో ప్రధానమంత్రి షేక్ ముజిబుర్ రహ్మాన్ నిన్న ఇక్కడ జరిపిన చర్చలలో ప్రస్తుతం పాకిస్తానులో ఉన్న నాలుగు లక్షలమంది బెంగాలీలను స్వదేశానికి తరలించే సమస్యను ప్రస్తావించారని బి. ఎస్. ఎస్. తెలిపింది.

అమాయకులయిన బెంగాలీలను నిర్బంధించేందుకుగాని, వారిని ప్రతిభువులుగా అమ్మేటట్లేందుకు గాని ఇస్లామాబాద్‌కు ఏలాంటి హక్కు లేదని శ్రీ ముజిబుర్ రహమాన్, శ్రీ సద్రుద్దీన్‌కు చెప్పారు. పాకిస్తానీ అధికారులు పలువురు బెంగాలీలను నిర్బంధ సైనిక శిబిరాలకు పంపారనీ, ఇది అమానుషమ, అనాగరికము అయిన చర్య అని ఆయన వివరించారు.

శ్రీ సద్రుద్దీన్ కుష్టియా వెళ్లి, భారత జేలు నుంచి తిరిగివచ్చిన బంగ్లాదేశ్ తారుల స్థితిగతులను చూచి వచ్చారు. వారికి పునరావాసం కల్పించేందుకు ప్రస్తుతం జరుగుతున్న కృషిని గూర్చి ఆయన తమ అభిప్రాయాన్ని షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు తెల్పారు.

బంగ్లాదేశ్ ఆర్థిక పునర్నిర్మాణం అభివృద్ధి కార్యక్రమాలకు ఇక మీదట కూడా సమితి సహాయపడగలదని శ్రీ సద్రుద్దీన్ షేక్ ముజిబ్‌కు హామీ ఇచ్చారు.



శ్రీ గోపాలరావు ఎక్బోటే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకరణ చేసినప్పటి దృశ్యం.

ఆంధ్రకు విద్యుచ్ఛక్తి సప్లయికి కేరళ, మైసూరుల అంగీకారం

రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి జయప్రద వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 2 : ప్రస్తుతం విద్యుచ్ఛక్తి కొరతను ఎదుర్కొంటున్న ఆంధ్ర ప్రదేశ్‌కు 7 కోట్ల యూనిట్ల విద్యుచ్ఛక్తి సప్లయికి కేరళ అంగీకరించినదని, రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రిణి శ్రీమతి భవనంజయప్రద తెలియజేశారు.

ఈ విద్యుచ్ఛక్తి సప్లయికి తగు ఏర్పాట్లు చేయవలసిందిగ తమిళనాడును కోరడం జరిగిందని కూడా ఆమె నిన్న రాష్ట్ర శాసన సభలో తెలిపారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరతను గురించి విద్యుచ్ఛక్తి సప్లయిలో అంతరాయాన్ని గురించిన సావధాన తీర్మానం, స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రిణి సమాధాన మిస్తూ ఆంధ్ర ప్రదేశ్‌కు ఆదనంగా మరి కొంత విద్యుచ్ఛక్తి సప్లయికి మైసూరు అంగీకరించినదని చెప్పారు.

—:o:—

సమ్మె విరమించకపోతే లారీల స్వాధీనం

తమిళనాడు లారీ యజమానులకు తమిళనాడు మ్యూనుంత్రి హెచ్చరిక

మద్రాసు, ఏప్రిల్ 2 : ఏప్రిల్ 3వ తేదీ తరువాత కూడా తమిళనాడులోని లారీల యజమానులు లారీలను నడుపకుండా సమ్మె చేసినట్లయితే ప్రజా ప్రయోజన దృష్ట్యా ప్రభుత్వం లారీలను స్వాధీనం చేసుకుని నడుపవలసి ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న హెచ్చరించారు.

నిన్న ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ ముఖ్యమంత్రిని కలుసుకుని లారీ యజమానులు విజ్ఞప్తి చేసిన ఫలితంగా బడ్జెట్‌లో విధించిన సర్‌చార్జి 10 శాతాన్ని 5 శాతానికి ముఖ్యమంత్రి తగ్గించినప్పటికీ యజమానులు లారీలను నడుపటం లేదని పేర్కొన్నారు.

ప్రభుత్వం సర్‌చార్జి విధించినందుకు నిరసనగా లారీ యజమానులు నిన్న ఉదయం నుండి సమ్మె ప్రారంభించారు.

తమిళనాడు లారీ యజమానుల సమాఖ్య ప్రతినిధి నిన్న విలేఖరులతో ప్రసంగిస్తూ తమిళనాడులోని 16000 లారీలు రవాణాను నిలిపివేశాయి అని అన్నారు. తమ సమాఖ్య విజ్ఞప్తిని అనుసరించి కేరళ, ఆంధ్ర ప్రదేశ్, మైసూరుల నుండి కూడా తమిళనాడుకు లారీలు రావటం లేదని ఆయన చెప్పారు.

లారీల సమ్మె వలన సగరంలో కూరగాయల ధరలు పెరిగాయి. ఈ సమ్మె ప్రభావం ఒకటి రెండు రోజులలో పూర్తిగా కనపడుతుంది అని ఆయన అన్నారు. లారీ యజమానులు కోరుతున్న కోర్కెలలో సర్‌చార్జి రద్దు, రక్షణ నిధి వంటి బలవంతపు వసూళ్లు నిలిపివేయటం ఉన్నాయి.

—:o:—

గాంధి బొమ్మకు ఆర్. టి. సి. బస్ ఢీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : నారాయణగూడా రోడ్ జంక్షన్ వద్ద గల గాంధి విగ్రహాన్ని ఒక ఆర్. టి. సి. బస్ ఢీకొని దానికి నష్టం కలిగించింది.

ఈ విగ్రహాన్ని ఆర్. టి. సి. అధికారులు పునః ప్రతిష్ఠ చేయించాలని అదర్శ సేవయువక సంఘం అధ్యక్షులు శ్రీ నరసింహులు విజ్ఞప్తి చేశారు.

—:o:—

శ్రీ జి. రామచంద్రన్ ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ కొత్త ఛైర్మన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : ఖాదీగ్రామోద్యోగ కమిషన్‌కు శ్రీ జి. రామచంద్రన్ అధ్యక్షులుగా పునర్వ్యవస్థీకరించారు. శ్రీ రామచంద్రన్ గాంధి శాంతినిధి సంఘం చైర్మన్గా, ఆయనకు పూర్వం ఖాదీ గ్రామోద్యోగ కమిషన్‌కు 9 సంవత్సరాలు. శ్రీ యు. ఎస్. దేబర్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కమిషన్‌లో కొత్త సభ్యులు శ్రీ భోలానాథమండల్‌సరియు సోమదాతో వేదాలంకార్.

20 పైసల దొంగ తపాలా బిళ్ళలు

ప్రజలకు తంత్రతపాలాశాఖ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : నాట్ విమానం బొమ్మ గల 20 పైసల దొంగ తపాలా బిళ్లల సంగతి తమ దృష్టికి వచ్చినప్పుడు ఆ విషయాన్ని తెలియజేయవలసిందిగా తంతి, తపాలా శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

నాట్ విమానం బొమ్మ గల 20 పైసలు అసలు తపాలా బిళ్లకు, దొంగ తపాలాబిళ్లకు చాలా తేడాలు ఉన్నాయి అని ఆ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

అసలు బిళ్లపై అశోక స్తంభం వాటర్ మార్క్ ఉంటుంది. తపాలాబిళ్లల షీటు అంచుపై ఈ గుర్తును సులభంగా గుర్తు పట్టవచ్చు. దొంగ బిళ్లలపై ఈ గుర్తు ఉండదు.

నిజమైన తపాలా బిళ్లల షీటుపై చిల్లులు స్పష్టంగా క్రమబద్ధంగా ఉంటాయి. దొంగ బిళ్లలకు అలా వుండదు.

దొంగ బిళ్లలపై రంగు ముదురుగా ఉంటుంది. అక్షరాలు కూడా ముద్దగా ఉంటాయి.

—:o:—

ఐదవపంచవర్ష ప్రణాళిక ముసాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : ఐదవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను 1972 ఏప్రిల్ మాసాంతానికి సిద్ధంచేయాలని సంకల్పించారు.

ఐదవ పంచవర్ష ప్రణాళిక తయారీకి సంబంధించి ప్రణాళికా సంఘం రూపొందించిన తాత్కాలిక కార్యక్రమాన్ని బట్టి ఈ విషయం తెలుస్తోంది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయడం జరిగింది.

ప్రణాళిక పరిమాణం 1972 సెప్టెంబరు మాసాంతానికి ఖరారు కాగలదని ఈ కార్యక్రమాన్ని బట్టి తెలుస్తోంది.

ఆఫ్ఘన్ ప్రధానితో స్వరన్‌సింగ్ చర్చలు

రావల్పిండి, ఏప్రిల్ 2 : భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి స్వరన్‌సింగ్ ఆఫ్ఘనిస్థాన్ ప్రధానమంత్రి శ్రీ అబ్దుల్ జబ్బార్‌ను కలుసుకున్నారని కాబూల్ రేడియో నిన్న ప్రకటించింది.

ఇంతకుమించిన రేడియో ఎలాంటి వివరాలు తెల్పలేదు.

శ్రీ స్వరన్‌సింగ్ న్యూఢిల్లీనుంచి మాస్కో వెడుతూ మొన్న కాబూల్ చేరుకున్నారు. ఆయన సోమవారంనాడు మాస్కోకు బయలుదేరి వెళ్ళవలసి వుంది. భారత ఉపఖండంలో పరిస్థితినిగూర్చి, భారత్—ఆఫ్ఘనిస్థాన్ దేశాల మధ్య ఆర్థిక సహకారం గూర్చి శ్రీ సింగ్ ఆఫ్గన్ నాయకులతో చర్చలు జరుపుతారని కాబూల్ రేడియో మొన్న ప్రకటించింది.

షిల్లాంగ్, ఏప్రిల్ 2 : అస్సాం నుంచి రాజ్యసభకు గల మూడు సీట్లకు ముగ్గురు కాంగ్రెసు సభ్యులు, ఒక ఇండిపెండెంటు అభ్యర్థి పోటీ చేస్తున్నారు.

అంతర్రాష్ట్ర రవాణా సమస్యలు: రాష్ట్రాలతో త్వరలో కేంద్రం చర్చ

కలకత్తా, ఏప్రిల్ 2 : వివిధ రాష్ట్రాలు గుండా ఎట్టి ఆటంకాలు లేకుండా స్వేచ్ఛగా రోడ్డు రవాణా కార్యక్రమాలు సాగిపోయేటట్లు చేయడానికి రాష్ట్రప్రభుత్వాలతో చర్చ జరపాలని కేంద్రం ఆలోచిస్తున్నది.

భారత రోడ్డు రవాణా అభివృద్ధి మండలి వార్షిక సమావేశానికి కేంద్ర ప్రణాళిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ప్రారంభోపన్యాసం చేస్తూ పై విషయం తెలియజేశారు.

దేశంలో మిగిలిన అన్ని ప్రాంతాలకంటే తూర్పు ప్రాంతంలో రోడ్డు రవాణా సమస్యలు ఎక్కువగా ఉన్నాయనీ, ఈ సమస్యలు అడ్డంకుల వలన ఈ ప్రాంతం ఆర్థికాభివృద్ధికి తీవ్రమైన ఆటంకం ఏర్పడుతున్నదనీ తమ ప్రసంగంలో శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

1966లో కేవలము 6 రాష్ట్రాలలో మాత్రమే రాష్ట్ర బస్సులలోనూ తిరగటానికి వాహనాలకు అనుమతి ఇవ్వబడుతూ ఉండేది. ఇప్పుడు అన్ని రాష్ట్రాలూ ఈ పర్మిట్‌లు ఇవ్వబడుతున్నాయి. ఒకటిన దిన అయిదు రాష్ట్రాలు ఒక ఒప్పందానికి వచ్చాయి. ఈ ఒప్పందం ప్రకారం నిర్ణీత సంఖ్యలో ఆయా రాష్ట్రాలకు చెందిన వాహనాలు ఈ ప్రాంతంలో స్వేచ్ఛగా ప్రయాణం చేయవచ్చు. ఇటువంటి మండలాలే ఉత్తర ప్రాంతం, పశ్చిమ ప్రాంతంలో కూడా ఏర్పాటు అవుతున్నాయి అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

బొంబాయినుంచి 4 విమాన సర్వీసుల రద్దు

బొంబాయి, ఏప్రిల్ 2 : ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాల రాకపోకల కార్యక్రమం మూడవ రోజుగా నిన్న కూడా రద్దవుతున్నది. నాలుగు విమానాల ప్రయాణాలు దెబ్బయినాయి.

నానిక్, పూనా, అహ్మదాబాద్, మద్రాసు సర్వీసులను నిన్న రద్దు చేశారు. మిగిలిన విమానాలు గంటనుంచి నాలుగు గంటల వరకు ఆలస్యంగా బయలుదేరినాయి.

జబల్‌పూర్ విశ్వవిద్యాలయంలో బి. కామ్ పరీక్షలు నిలిపివేత

జబల్‌పూర్, ఏప్రిల్ 2 : విద్యార్థులు మూకుమ్మడిగా పరీక్షలలో అక్రమ పద్ధతులను అవలంబించినట్లు వార్తలు అందిన దృష్ట్యా జబల్‌పూర్ విశ్వవిద్యాలయానికి చెందిన బి. కామ్ చివరి ఏడు పరీక్షను, మొదటి సంవత్సరం పరీక్షను నిన్న ఆపివేశారు.

నిన్నటివరకు జరిగిన పరీక్షలు నిర్వహించబడిన పేపర్ల విషయంలో త్వరలో ఒక నిర్ణయం గైకొనవున్నట్లు విశ్వవిద్యాలయం ప్రకటించింది.

భారత్‌లో మత్స్య పరిశ్రమను అభివృద్ధి

నార్వేతో సహకార కార్యక్రమం ముగింపు

కొచ్చిన్, ఏప్రిల్ 2 : భారతదేశంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న భారత్—నార్వే సహకార కార్యక్రమం నిన్న ముగిసింది.

నిన్న యిచ్చట జరిగిన ముగింపు సమావేశంలో నార్వేమంత్రి శ్రీ సోస్టర్‌వెల్ ప్రసంగిస్తూ రెండు దేశాల చరిత్రలలో యీ సహకారకార్యక్రమం ఒక మైలు రాయివంటిదని అన్నారు.

వివిధ రాష్ట్రాల నుండి విరివిగా కేంద్ర సంస్థ ప్రత్తి కొనుగోలు

బొంబాయి, ఏప్రిల్ 2 : ప్రత్తి సంపదించే రాష్ట్రాలన్నింటిలోను భారత ప్రత్తి సంస్థ ప్రత్తి కొనుగోలును ఎక్కువ చేసింది. గత వారంలో ఈ సంస్థ రు. 2 కోట్ల విలువగల ప్రత్తిని కొనుగోలు చేసింది.

నూర్చి అంతానికి ఈ సంస్థ సుమారు రు. 9 కోట్ల విలువగల 70 వేల బేళ్లకు పైగా ప్రత్తిని కొనుగోలు చేసినట్లు ఈ సంస్థ జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సంవత్సరం ప్రత్తి ఉత్పత్తి 65 లక్షల బేళ్లు ఉంటుందని అంచనా వేశారు. ఇది పోయిన సంవత్సరం కంటే 10 లక్షల బేళ్లు ఎక్కువ. ప్రత్తి ఉత్పత్తి ఎక్కువగా ఉండటం వలన దేశీయ మార్కెట్‌లో ధర పడిపోతుందన్న భయం వలన ధరలు పడిపోకుండా చేయటానికై ప్రత్తి సంస్థ ఇలా కొంటున్నదని ఒక ప్రకటనలో ఈ సంస్థ పేర్కొన్నది.

ఆంధ్రప్రదేశ్‌లో ఆదోని, గుంటూరు, పామర్రులలో సాగనారుల కొనుగోలుకు ఏర్పాట్లు జరిగాయి. భారత ప్రత్తి సంస్థ లాభాందించిన ఒక పథకం ప్రకారం సహకార సంస్థల వద్ద విక్రయం కాకుండా మిగిలి ఉన్న బేళ్లను కొనుగోలు చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

—:o:—

కొండరాళ్లపై భూకంపం ప్రభావం

రష్యన్ శాస్త్రవేత్త ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 2 : రష్యన్ శాస్త్రవేత్తలు కొండ రాళ్లలో భూకంపానికి ముందు విద్యుత్ నిరోధక శక్తి తగ్గిపోతుందని భూకంపానంతరము తిరిగి యథాపూర్వ స్థితికి చేరుకుంటుంది అని కనుగొన్నారు. దీనివలన భూకంపాలను కనుగొనడంలోను వాటి నివారణలు చేపడంలోను మరి కొంత సౌలభ్యం ఏర్పడుతుంది.

ఒంగోలు జిల్లా పేరు మార్పుకు బిల్లు

శాసన సభలో ప్రతిపాదనకు అనుమతికోసం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : 1972 నిజపట్ల నగరం తాలూకా, ఒంగోలు జిల్లా ఏర్పాటు సవరణ బిల్లును ప్రవేశ పెట్టడానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న శాసన సభలో సభవారి అనుమతిని కోరారు.

1970 కి ఉపపతి నగరం, ఒంగోలు జిల్లా ఏర్పాటు చట్టంలోని నాల్గవ సెక్షన్ క్రింద చట్టంలోని రెండవ షెడ్యూలులో పేర్కొన్న ప్రాంతాలతో కలిపి, ఒంగోలు జిల్లా పేరుతో 1970 ఫిబ్రవరి 2వ తేదీన కొత్త జిల్లా ఏర్పాటయినట్లు బిల్లులో తెలియ జేశారు. చట్టంలో 7వ సెక్షన్ (1) (ఎ) క్రింద ఒంగోలు జిల్లాపేరుతో జిల్లా పరిషత్ కూడా ఏర్పాటయింది. అయితే స్థానిక ప్రకారం స్మృత్యర్థం ఆ జిల్లాకు లభిస్తున పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. చట్టాన్ని తగు విధంగా సవరించడం ద్వారా ప్రభుత్వ నిర్ణయాన్ని అమలులోకి తేవడానికి బిల్లు ఉద్దేశించబడింది.

మైసూరు రైతుకు రు. 1000 బహుమతి

తెంగుళూరు, ఏప్రిల్ 2 : 1971—72 సంవత్సర సంటలకుగాను ఖరీఫ్ సంటపై మైసూరు రాష్ట్రం నిర్వహించిన పోటీలో షిమోగా జిల్లాకు చెందిన పిహిసలే గ్రామ రైతు శ్రీ డి. ఆర్. ప్రభుల్ల చంద్ర ప్రథమ బహుమతి పొందారు. ఈయనకు వెయ్యి రూపాయల నగదు బహుమానం లభించింది. ఆయన ఎకరానికి 5411 కిలో గ్రాములు పండించారు.

కంటనీరు కాల్వలు కట్టించే సీత అగ్నిప్రవేశ ఘట్టం
లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్
సంపూర్ణ రామాయణము
అమ్మయినకలర్
ఉత్తమకుమారి సంగీతం పి. మహాదేవన్ దర్శకత్వం పి. పుల్లయ్య నిర్మాత కె. వి. రెడ్డి
లక్ష్మీ ఫిలింస్

గర్భవతి అయిన తల్లి పప్పు అన్నం తోపాటు సమృద్ధిగా ఆకుకూరలు తినకపోతే కలగబోయే కుమారుడు బుద్ధిబలము దేహబలము వేనివాడుగా పెరగబట్టు

గర్భవతిగావున్న సమయంలో తల్లి తన విషయంలో అశ్రద్ధ వహించడానికి వీలులేదు. ఆమె తినే ఆహారం మంచిదే అయినా మాతా శిశువులకు అది చాలదు. ఆమె గర్భంలోవున్న శిశువు దేహానికీ మనస్సుకీ బలమిచ్చే బలవర్ధక పదార్థాలుగల ఆహారం ఆమెకు ఎంతో అవసరం. ఈ బలవర్ధక పదార్థాలు వేటిలో లభిస్తాయి?

ఆధునిక విజ్ఞానం ఈ ప్రశ్నకి సరియైన సమాధానమిచ్చింది. 'ఆకు కూరలు!' ఎంతో చవుక. ఎప్పుడు కావల్సినా దొరుకుతాయి. వీటిలో దేహానికి పుష్టి, బలము కల్గచేసే విటమిన్లు, లోహములు చాలా వున్నాయి. తల్లికి కలగబోయే శిశువుకి కావల్సిన బలవర్ధక ఆహార అవసరానికి ఆకుకూరలు అధికంగా వాడకమే మార్గం.

అందుచేత గర్భిణీ స్త్రీ, ఆమె తినే వన్నం అన్నంతోపాటు ఆకు కూరలు సమృద్ధిగా తినాలి. ఈ కాస్త పనిచేస్తే మీ కుమారుడు యావజ్జీవం బలహీనుడుగా వుండకుండా ఆరికట్టగల్గుతారు.

స్త్రీ గర్భవతిగావున్నప్పుడు సమృద్ధిగా ఆకుకూరలు తింటే ఆమెకు, పుట్టబోయే పాపకు ఆయుఆరోగ్యాలు లభిస్తాయి.

CARE-585/71-ACIL-TEL (1)

జామా
మానెరబ్-ఇన్ హేలర్
తలనొప్పి, దగ్గు, జలుబు, ఆయిల్ పూసా, కీళ్ల నొప్పులకు
3 గంటలాయి-16, మొదలైనవాటికి

మరమగ్గాలు, చేతిమగ్గాలు, నేత పరికరాలు, పిన్నీ అండ్ బాబిన్‌లైండర్లు, ట్విస్టింగ్ డబ్లర్స్. వివరాలకు:
ఆర్. ఆర్. జిండే & కంపెనీ
సోల్‌బజార్, సికింద్రాబాద్. ఫోన్: 77642
హైదరాబాద్: బాంబే—19. ఫోన్: 473993

ఉచిత 8 విడుదల చిత్రాలతో
విజయవాడ అలంకార్‌లో మరియు బెజవాడ: రామకృష్ణా, నెల్లూరు: వెంకటేశ్వర, ఏలూరు: వసంత
ఒకింకరాయి పోలీసులు గాలిస్తుంటే రహస్యరాణి ఎవరు? నిరోధఖన్నా యోగితాబాలి నటించిన
మేమ్‌సాబ్
ఈస్ట్‌మన్‌కలర్
తూర్పు శ్రీవిజయలక్ష్మి పిక్చర్స్ శక్తి అర్పిత్

సంపూర్ణ ఆరోగ్యం సొందండి
శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు సెక్సుప్రేషలిస్టు గురువు లోగ నిపుణుడు మ్ ఎం. ప్రదించండి. 20 సంవత్సరాల అనుభవం)
డా. రాయ్ గవర్నమెంటు గిజిస్టర్డు
నీరసము, నరములు బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరములు బలహీనతను మందు ద్వారానే కాక నయం చేయబడును.
సంప్రదించు వేళలు : ఉ. 8.00 నుండి 1.00 వరకు సా 4.00నుండి రా 9.30వరకు
రాయ్ మెడికల్ హాల్
బ్రాంచి ఆఫీసు : మొదట అంతస్తు, గాంధినగరం, అలంకార్ టాకీస్ ఎదుట
విజయవాడ-3.
హెడ్ ఆఫీసు : మొదట అంతస్తు, పెయింట్ మేరీస్‌రోడ్, మహేశ్వరి టాకీస్ పక్క సికింద్రాబాద్ ఫోన్ : 72184

Printed and Published for Nageswara Rao Estates Pvt. Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vza. 75667 & 75226